నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ ఆదివారం 11-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 95 పేజీలు:6 వెల: రూ.1/-

పోలీసు శాఖలో 3,966 కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 10: రాష్ట్ర పోలీసు శాఖలో కొత్త పోస్టుల భర్తీకి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రంలో పోలీసు శాఖను మరింత పటిష్టం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. పెరుగుతున్న సాంకేతికత, మారుతున్న సామాజిక పరిస్థితులలో, నేరాల తీరు కూడా మారుతున్న నేపథ్యంలో నేరాల అదుపునకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలనీ, అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. నార్కోటిక్ డ్రగ్స్, గంజాయి తదితర మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్‌ను దెబ్బతీస్తూ శాంతిభద్రతల సమస్యగా పరిణమిస్తున్నాయనీ కేబినెట్ చర్చించింది.

డ్రగ్స్ నేరాలను అరికట్టి నిర్మూలించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో పరిధిలో 3,966 పోస్టులను వివిధ కేటగిరీలలో భర్తీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోంశాఖను కేబినెట్ ఆదేశించింది.

వీటితోపాటు.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో.. శాంతిభద్రతలను మరింతగా మెరుగు పరిచేందుకు, పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, నూతన పోలీస్ స్టేషన్లు, నూతన సర్కిల్ లు, నూతన డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం స్టాలిన్..!

చెన్నై. డిసెంబర్ 10: మాండూస్ తుపాను ప్రభావంతో తమిళనాడు రాష్ట్రం అల్లాడిపోతోంది. తుపాను కారణంగా గురువారం నుంచి తమిళనాడులోని చెన్నై సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. చెన్నైలో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి. దీంతో తినేకి తిండి లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పర్యటించారు.నిరాశ్రయులకు బియ్యం, పప్పు, బ్రెడ్డు తదితర నిత్యావసర సరకులను అందజేశారు. అదేవిధంగా వరద పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ? చెన్నైలో 115 మి.మీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. తుపాను తీరం దాటిన సమయంలో గంటకు 70 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలులకు నగరంలో దాదాపు 400 చెట్లు పడిపోయినట్లు సీఎం తెలిపారు.

మాండూస్ ఎఫెక్ట్.. చెన్నై అస్తవ్యస్తం..!

చెన్నై. డిసెంబర్ 10: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మాండూస్ మరింత బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాకా ఇది పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలో తీరం దాటింది. ఆ తర్వాత క్రమంగా వాయువ్య దిశగా పయనిస్తున్న మాండూస్ తుపాను.. శనివారం మధ్యాహ్నానికి మరింతగా బలహీనపడి వాయుగుండంగా మారనుందని ఐఎండీ తెలిపింది. కాగా, తుపాను తీరం దాటే సమయంలో తమిళనాడులోని చెన్నై సహా చెంగల్‌పట్టు, విల్లుపురం, కాంచీపురం, కరైకల్, పుదుచ్చేరి సహా పలు ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులు వీచాయి. ఈ గాలులకు పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఒక్క చెన్నై నగరంలోనే దాదాపు 200కిపైగా చెట్లు నేలకూలినట్లు అధికారులు వెల్లడించారు.

మరోవైపు మాండూస్ తుపాను కారణంగా చెన్నై, చెంగల్‌పట్టు, కరైకల్, మహాబలిపురం, పుదుచ్చేరి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరడంతో రోడ్లు నదులను తలపిస్తున్నాయి. పలు కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం కారణంగా నగరంలో పలు చోట్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. చెన్నై టీ-నగర్‌లో గోడ కూలడంతో పలు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. తుపాను నేపథ్యంలో చెన్నై తీరం అల్లకల్లోలంగా మారింది. అలలు పెద్ద ఎత్తున ఎగసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు

తీవ్ర వాయుగుండంగా మారిన మాండూస్ తుపాను



అమరావతి డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మాండూస్ మరింత బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాకా ఇది పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలో తీరం దాటింది. ఆ తర్వాత క్రమంగా వాయువ్య దిశగా పయనిస్తున్న మాండూస్ తుపాను.. శనివారం మధ్యాహ్నానికి మరింతగా బలహీనపడి వాయుగుండంగా మారనుందని ఐఎండీ తెలిపింది. కాగా, తుపాను తీరం దాటే సమయంలో తమిళనాడులోని చెన్నై సహా చెంగల్‌పట్టు, విల్లుపురం, కాంచీపురం, కరైకల్, పుదుచ్చేరి సహా పలు ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులు వీచాయి. ఈ గాలులకు పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఒక్క చెన్నై నగరంలోనే దాదాపు 200కిపైగా చెట్లు నేలకూలినట్లు అధికారులు వెల్లడించారు.మరోవైపు మాండూస్ తుపాను కారణంగా చెన్నై, చెంగల్‌పట్టు, కరైకల్, మహాబలిపురం, పుదుచ్చేరి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరడంతో రోడ్లు నదులను తలపిస్తున్నాయి. పలు కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం కారణంగా నగరంలో పలు చోట్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. చెన్నై టీ-నగర్‌లో గోడ కూలడంతో పలు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. తుపాను నేపథ్యంలో చెన్నై తీరం అల్లకల్లోలంగా మారింది. అలలు పెద్ద ఎత్తున ఎగసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

భారీ వర్షాలు నలుగురిని బలి తీసుకున్నాయి: తమిళనాడు సీఎం

చెన్నై. డిసెంబర్ 10: తమిళ నాడులో మండూస్ తీవ్ర ప్రభావం చూపుతున్నది. గత అర్ధరాత్రి మామల్లపురం దగ్గర గంటకు 75 కిలోమీటర్ల వేగంతో తీరాన్ని తాకిన మండూస్ తుఫాను.. ఆ తర్వాత బలహీనపడి తీవ్ర తుఫానుగా మారింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు రాష్ట్రం అతలాకుతలం అవుతున్నది. తుఫానువల్ల భారీ వర్షాలు కురుస్తుం డటంతో ఇప్పటికే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

అదేవిధంగా 98 పశువులు మృతిచెందాయి. మరోవైపు 181 నివాసాలు దెబ్బతిన్నాయి. తమిళ నాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ వివరాలను మీడియాకు తెలియ జేశారు. తుఫాను ప్రభావిత ప్రాం తాలను ఆయన ఇవాళ పరిశీలిం చారు. సహాయక చర్యలు కొనసాగు తున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

తుఫాను ప్రభావంతో తమిళ నాడు రాజధాని చెన్నైతోపాటు సముద్ర తీర ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. బలమైన ఈదురుగా లులు వీస్తున్నాయి. దాంతో పలుచోట్ల భారీ వృక్షాలు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి తటాకాలను తలపిస్తున్నాయి. పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపోవ డంతో అంధకారం నెలకొన్నది.

బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసిన మంత్రి కేటీఆర్

బాసర:, డిసెంబర్ 10: బాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవం సందర్భంగా ఆర్జీయూకేటీ అధికారులతో మంత్రులు సమావేశమయ్యారు. గత పర్యటన సందర్భంగా తామిచ్చిన హామీలు పురోగతిపై మంత్రి కేటీఆర్ అధికారులతో చర్చించారు. క్యాంపస్‌లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ట్రిపుల్ ఐటీకి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు.

అంతకుముందు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫాంలు అందజేశారు. హాస్టల్ బిల్డింగ్‌పై సోలార్ ప్లాంటును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అదేవిధంగా మంత్రుల సమక్షంలో టీహబ్ ప్రతినిధులు ఆర్జీయూకేటీ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువలేదు: మంత్రి కేటీఆర్

బాసర:, డిసెంబర్ 10:సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువ లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. విద్యార్థులు సృజనతో ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రపంచంతో పోటీపడగలిగే సత్తా సంతరించుకోగలిగితే ఆపగలిగేవారు ఉండరని చెప్పారు. కంప్యూటర్లే మానవ మేధస్సును అధ్యయనం చేస్తున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ కీలక పాత్రపోషిస్తున్నాయని చెప్పారు. నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవానికి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్, ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పుస్తకాల్లో చదువుకున్న చదువుకు ప్రయోగాత్మక విద్య తోడైతే ఫలితాలు దక్కుతాయని వెల్లడించారు. విద్యాలయాలను పరిశ్రమలతో అనుసంధానించాలని సూచించారు. వర్సిటీలు డిజైనింగ్ కోర్సులకు రూపకల్పన చేయాలన్నారు. ఉన్నత విద్యాలయాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఆర్జీయూకేటీలో 2,200 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్నామని అన్నారు. పీ1, పీ2లో 1500 మంది విద్యార్థుకు డెస్క్‌టాప్‌లు అందిస్తున్నామని చెప్పారు. ఆర్జీయూకేటీలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమని చెప్పారు. టీహబ్‌తో బాసర ట్రిపుల్ ఐటీ ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ శాటిలైట్ పంపింది హైదరాబాద్ టీ హబ్ కంపెనీయేనని గుర్తుచేశారు. పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మనం ఎదగాలని చెప్పారు. ఔత్సాహికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యాసంస్థలతో ప్రపంచ స్థాయి సంస్థలు ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని తెలిపారు. అమెజాన్ లాంటి కంపెనీలు మన పిల్లలకు అత్యధిక జీతాలు ఇస్తున్నాయని చెప్పారు. విదేశీ విద్య కోసం రూ.20 లక్షలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.యూనివర్సిటీలో ఉన్న చెరువును బాగుచేయించే బాధ్యత తనదన్నారు. మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీళ్లు క్యాంపస్‌కు రావాలన్నారు. సైన్స్ బ్లాక్ ఏర్పాటుకు రూ.5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యేక దవాఖాన ఏర్పాటు చేస్తామన్నారు. ట్రిపుల్ ఐటీకి ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానన్నారు.

నిజామాబాద్‌లో ఆగిఉన్న లారీ ఢీకొట్టిన కారు.. ముగ్గురు మృతి

నిజామాబాద్, డిసెంబర్ 10:నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని చేవూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఆగిఉన్న లారీని ఓ కారు ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో వృద్ధుడు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

ప్రమాదం ధాటికి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. దీంతో క్రేన్ సాయంతో మృతులను కారులో నుంచి వెలికితీశారు. మృతులను నందిపేటకు చెందినవారిగా గుర్తించారు. క్షతగాత్రుడిని దవాఖానకు తవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

హైదరాబాద్, డిసెంబర్ 10: : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శనివారం మధ్యాహ్నం భారీగా బంగారం పట్టుబడింది. దుబాయ్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద భారీగా బంగారం గుర్తించారు కస్టమ్స్ అధికారులు. రూ. 1.38 కోట్ల విలువైన 2.961 కిలోల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణికుడిని కస్టమ్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శంషాబాద్ పోలీసులకు అతన్ని అప్పగించారు.

చరిత్రలో నేటినిజం



(డిసెంబర్ 11 దిలీప్‌కుమార్ జయంతి..)

-రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

బాపట్ల జిల్లా రచయితల సంఘం, బాపట్ల

(బాపట్ల రచయితల సంఘం, బాపట్ల) నమోదు నం.2084/2011

ఆహ్వానము

ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం

"దీపధార" కవితా సంకలనం ఆవిష్కరణ

మరియు

ఉభయ తెలుగు రాష్ట్రాలస్థాయి కవితల పోటి విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

తేది : 18-12-2022 (ఆదివారం) ఉదయం 10.00 గం.లకు

వేదిక :

G.S.N. టవర్స్, జి.బి.సి. రోడ్డు, S.N.P. అగ్రహారం, బాపట్ల

తిమ్మన శ్యామ్ సుందర్, అధ్యక్షుడు

నందిరాజు విజయ కుమార్, ప్రధాన కార్యదర్శి

సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువ లేదు- ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

బాసర డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువ లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. విద్యార్థులు సృజనతో ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రపంచంతో పోటీపడ గలిగే సత్తా సంతరించుకోగలిగితే ఆపగలిగేవారు ఉండరని చెప్పారు. కంప్యూటర్లే మానవ మేధస్సును అధ్యయనం చేస్తున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ కీలక పాత్రపోషిస్తున్నాయని చెప్పారు. నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవానికి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్, ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పుస్తకాల్లో చదువుకున్న చదువుకు ప్రయోగాత్మక విద్య తోడైతే ఫలితాలు దక్కుతాయని వెల్లడించారు. విద్యాలయాలను పరిశ్రమలతో అనుసంధానించాలని సూచించారు. వర్సిటీలు డిజైనింగ్ కోర్సులకు రూపకల్పన చేయాలన్నారు. ఉన్నత విద్యాలయాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఆర్జీయూకేటీలో 2,200 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్నామని అన్నారు. పీ1, పీ2లో 1500 మంది విద్యార్థుకు డెస్క్‌టాప్‌లు అందిస్తున్నామని చెప్పారు. ఆర్జీయూకేటీలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమని చెప్పారు. టీహబ్‌తో బాసర ట్రిపుల్ ఐటీ ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ శాటిలైట్ పంపింది హైదరాబాద్ టీ హబ్ కంపెనీయేనని గుర్తుచేశారు. పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మనం ఎదగాలని చెప్పారు. ఔత్సాహికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ విద్యాసంస్థలతో ప్రపంచ స్థాయి సంస్థలు ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని తెలిపారు. అమెజాన్ లాంటి కంపెనీలు మన పిల్లలకు అత్యధిక జీతాలు ఇస్తున్నాయని చెప్పారు. విదేశీ విద్య కోసం రూ.20 లక్షలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.యూనివర్సిటీలో ఉన్న చెరువును బాగుచేయించే బాధ్యత తనదన్నారు. మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీళ్లు క్యాంపస్‌కు రావాలన్నారు. సైన్స్ బ్లాక్ ఏర్పాటుకు రూ.5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యేక దవాఖాన ఏర్పాటు చేస్తామన్నారు. ట్రిపుల్ ఐటీకి ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానన్నారు.

ఆదిభట్లలో యువతి కిడ్నాప్ కేసు.. 32 మంది గుర్తింపు

రంగారెడ్డి, డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పీఎస్ పరిధిలోని మన్నెగూడలో ఓ యువతి అపహరణకు గురైన విషయం విదితమే. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఆదిభట్ల సీఐ నరేందర్ పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 32 మందిని అరెస్టు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రధాన నిందితుడు నవీన్ రెడ్డి పరారీలో ఉన్నట్లు తెలిపారు. రెండు వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరు పరిచిన అనంతరం రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

అరెస్టు అయిన వారిలో భాను ప్రకాశ్, రాథోడ్ సాయినాథ్, ఎన్ కార్తీక్, జీ ప్రసాద్, కే హరి, ఆర్ అవినాష్, ఏ రాజు, సోను కుమార్ పాశ్వాన్, మహ్మద్ ఇర్ఫాన్, నీలేష్ కుమార్ యాదవ్, బిట్టు కుమార్ పాశ్వాన్, పీ నిఖిల్, ఈ అనిల్, మహేశ్ కుమార్ యాదవ్, మహ్మద్ రిజ్వాన్, జావేద్ హుస్సేన్, మహ్మద్ ఇక్బాల్, బీ సతీశ్, బిశ్వజిత్, ఏ యోగిందర్, ఎన్ గోపిచంద్, బీ యేశ్వనాథ్ రెడ్డి, ఎం మహేశ్, వీ మణిదీప్, బీ సిద్ధూ, జాదవ్ రాజేందర్ ఉన్నారు.

నేటి నిర్లక్ష్యం రేపటి తరానికి శాపం కారాదు?!

ఐక్యరాజ్యసమితిలో ప్రధాన అందమైన 'ఆహారం మరియు వ్యవసాయ సంస్థ వివరాల ప్రకారం గత 50 ఏండ్లుగా ప్రపంచ వ్యవసాయ నేలలు 12 శాతం, వ్యవసాయ ఉత్పత్తులు 2.5-3 శాతం వరకు పెరిగాయని, జనాభా పెరుగుదలతో తలసరి సాగు నేలలు 0.25 హెక్టార్లు తగ్గాయని వెల్లడైంది. వ్యవసాయ నేలల విస్తీర్ణం పెరగడంతో నేలలు, నీటి వనరుల క్షీణత లేదా బీడు పడిపోవడం జరిగిందని తెలియజేసింది. కార్బన్ నిల్వలు, బయోమాస్, మట్టి నాణ్యత, నీటి నిల్వలు, నీటి సరఫరా, జీవవైవిధ్యం, సాంఘీక సాంస్కృతిక సేవలు లాంటి రంగాలు క్షీణతకు గురి అవుతున్నాయని కూడా వివరిస్తున్నది. వ్యవసాయం కోసం 11 శాతం ప్రపంచ నేలలను వినియోగించడంతో పాటు అందుబాటులో ఉన్న 70 శాతం నీటి వనరులను అనాలోచితంగా వాడడం జరుగుతున్నదని నివేదిక వివరిస్తున్నది. వ్యవసాయ చట్టాలు రైతులకు మేలు చేసేవిగా ఉండేలా నేల, నీటి వనరులను కల్పించడం జరిగినా చిన్న సన్నకారు రైతుల పేదరికం మాత్రం ఆశించినంతగా తగ్గలేదని తెలుస్తున్నది. నేల నాణ్యత క్రమంగా క్షీణించడంతో పాటు వాతావరణ ప్రతికూలతలు, పేదరికం కూడా ప్రమాదకర స్థాయిలోకి మారుతున్నాయి. వ్యవసాయ అభివృద్ధికి సారవంతమైన నేలలు, నీటి వనరులు తప్పనిసరి అని మనకు తెలుసు. నీటి వనరులకు, నేల లభ్యతకు విడదీయరాని సంబంధం ఉండడంతో పాటు వాటి మధ్య పోటీ పెరగడంతో ఈ సహజ వనరుల కొరత ఏర్పడే దుస్థితిలో ప్రపంచ మానవాళి కొట్టుమిట్టాడుతూ ఉంది.

నేల, నీటి కొరతలో జీవకోటి:

2009తో పోల్చితే 2050 నాటికి పెరుగుతున్న జనాభాకు సమాంతరంగా ఆదాయాలు పెరగడానికి 70 శాతం వరకు ఆహార ఉత్పత్తులు పెరగాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో 100 శాతం వరకు పెరగాల్సిన అగత్యం ఏర్పడనుందని పేర్కొనబడింది. తలసరి వ్యవసాయ నేలల విస్తీర్ణం అధిక ఆదాయ దేశాలతో పోల్చితే అల్పాదాయ దేశాల్లో 50 శాతం వరకు తక్కువగా ఉండడం గమనించబడింది. నేలలు, నీటి వనరులను అవసరానికి అనుగుణంగా పెంచుకోవడం అంత సులభం కాదని మనకు తెలుసుకోవాలి. పేద దేశాల్లో జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులు పెంచుకోవడానికి నేల, నీటి తీవ్ర కొరతలు అడ్డు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న వ్యవసాయ నేలల్లో అధిక దిగుబడులు సాధించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం, పంటలను ఎంచుకోవడం, సుస్థిర నేలల నిర్వహణ మార్గాలు అవలంభించడం, వ్యవసాయ నీటిని పొదుపుగా వాడుకోవడం లాంటి జాగ్రత్తలు విధిగా పాటించాలి. వ్యవసాయ నేలలు, నీటి వనరులను అతిగా వాడితే భవిష్యత్తులో ఆహార ఉత్పత్తులు తగ్గడం, నేల నాణ్యతలు క్షీణించడం, నీటి వనరులు ఎండిపోవడం, వాతావరణ ప్రతికూల మార్పులు జరగడం, జీవవైవిధ్యం ప్రభావితం కావడం లాంటి దుష్ప్రభాలు కలుగుతాయని గుర్తుంచుకోవాలి.

నేలలు, నీటి వనరులు దైవ ప్రసాదమే:

ప్రకృతి ప్రసాదించిన నేలలు, నీటి వనరులను దైవ ప్రసాదంగా భావించడంతో పాటు తెలివిగా వినియోగించుకోవడం నేర్చుకోవాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పేదరిక నిర్మూలన, జనాభాకు తగిన వ్యవసాయ ఉత్పత్తులు పెంచుకోవడానికి శాస్త్రీయ సుస్థిర మార్గాలు అవలంభించడం మాత్రమే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఈ మహాయజ్ఞంలో ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు, రైతు సమాజం సమన్వయంతో మన నేలలు, నీటి వనరులను అమూల్య ఆస్తులుగా స్మార్ట్‌గా వాడుకోవడానికి అలవాటు పడాల్సిన అగత్యం ఏర్పడింది. నేలలు, నీటి వనరుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యల్లో నేల నాణ్యతను కాపాడుతూ సాగు కొనసాగించడం, ఈ రెండు వనరులను కాపడానికి మార్గనిర్దేశనం చేయగల బలమైన సంస్థలను ఏర్పాటు చేయడం, రైతులకు ఆధునిక పద్ధతుల్లో సాగు పద్ధతుల్లో శిక్షణలు ఇవ్వడం, వనరులు కాపాడుకోవడానికి పరిశోధనలు కొనసాగించడం, గ్రామీణ సాగుకు ఆర్థిక చేయూతలు అందించడం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం లాంటి పద్ధతులు పాటించాలి. సుస్థిర సాగు నేలలు, నీటి నిర్వహణ పద్ధతులు అమలు చేయడానికి ప్రభుత్వ నిధుల కేటాయింపు, రాజకీయ పట్టుదల, ఆర్థిక సహాయం చేసే సంస్థల సమిష్టి కృషితో అవసరమైన వ్యవసాయ సాగు పద్ధతులు పాటించబడాలి.

రాబోయే రోజుల్లో పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఆహార ఉత్పత్తులకు సాగు నేలలు, నీటి వనరుల అందుబాటు తప్పనిసరి అని గమనించి ప్రణాళికలు వేయాలి. నేలలు, నీటి వనరుల నిర్వహణకు నియంత్రణ లేకపోవడం, కావలసిన నిధులను ప్రభుత్వాలు కేటాయించలేక పోవడం జరుగుతానే ఉంది. పేదరిక నిర్మూలన, పోషకాహార లోపాలను అధిగమించడానికి సాగు నేలలు, నీటి వనరులను శాస్త్రీయ పద్ధతుల్లో సుస్థిరాభివృద్ధి దిశగా నిర్వహించుకోవాలని, భవిష్యత్తు జనాభాకు పోషకాహారం అందేలా నేటి నిర్వహణ పద్ధతులు ఉండాలి. నేటి నిర్లక్ష్యం రేపటి తరానికి శాపం కారాదు.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి డిసెంబర్ 10: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాండుస్ నేపథ్యంలో అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొందుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు రానున్న నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని, చెట్ల కింద. విద్యుత్ స్తంభాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో పొర్లుతున్న చెరువులన్నీ నిండి ఇప్పటికే నీళ్లు బాగా ఉర్దూతంగా పారుతున్నాయన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్నవారు పట్టణాల్లో నగరాల్లో లోతట్టు ప్రాంతాల్లో నివసించువారు సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు తరిగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ మళ్లింపు జరిగినప్పుడు అధిక ట్రాఫిక్ లో ప్రయాణించేటప్పుడు ఎదుటి వాహనదారులు వెళ్లడానికి అవకాశం ఇస్తే ఇతరులు వెళ్లడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు వాట్సాప్ నెంబర్ 8099999977. డ యల్. 100 ఫోన్ చేయాలని తెలియజేశారు. సంబంధిత పోలీస్ సిబ్బంది సహాయకు చర్యలు అందించడానికి అందుబాటులోకి వస్తారన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. తిరుపతిలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

తిరుపతి డిసెంబర్ 10: మాండూస్ తుఫాన్ కారణంగా నగరంలో సహాయ చర్యలు వేగవంతం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా లక్ష్మీపురం సర్కిల్ ఎయిర్ బైపాస్ రోడ్డులో మ్యాన్ హోల్స్ పొంగి వర్షపు నీరు రోడ్డు పైకి రావడంతో స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవటంతో అధికారులను పిలిపించి డ్రైనేజీలోని కూడికను తీయించడంతో పాటు తుఫాన్ తీవ్రత తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. రామానుజ సర్కిల్, జై భీమ్ కాలనీలో భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను పర్యటించడంతోపాటు మోకాళ్ల లోతు వర్షపు నీటిలో మునిగి ఉన్న ఇళ్లల్లో బాధ్యతలు పర్యటించి వారికి భరోసా కల్పించారు. అనంతరం లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడంతో పాటు అవసరం ఉన్న చోట్ల సమీప ప్రాంతాల్లో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేయడంతో పాటు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాను కూడా నగరంలో విస్తృతంగా పరిక్షిస్తూ ఉంటానని ఎప్పటికప్పుడు తనకు సమాచారం తెలియజేయాలని కోరారు. ఎమ్మెల్యే అధికారులకు ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా సూచనలు అందజేస్తున్నారు. అలాగే కెనడీ నగర్, తెల్లగుంట, జై భీమ్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ 25 ఇల్లు దాకా మనకు గురవడంతో ఆ ఇళ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. విరిగిన విద్యుత్ స్తంభాలు, ఒరిగిన వృక్షాలను పరిశీలించి అక్కడ వాళ్లు వాహనాలు దెబ్బ తినడం జరిగింది. ఆటో నగర్ ప్రాంతాలలో పర్యటించి డ్రైనేజీ ఔట్ను పరిశీలించారు. వెంటనే అధికారులతో కలిసి సహాయం చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేరు ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, ఆంజనేయులు, ఉమా అజయ్, కార్పొరేషన్ ఎస్.ఈ మోహన్, ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి చేయండి : ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

మెదక్, డిసెంబర్ 10 నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా నియామకమైన దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి కృష్ణులతో పాటు పాలకవర్గంకు ఆయన సన్మానించి అభినందనలు తెలిపారు. రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి సహకారం అందించాలని ఆయన సూచించారు. తమపై నమ్మకంతో మార్కెట్ కమిటీ పాలక వర్గంలో అవకాశం కల్పించినందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

కావాలంటే ఏపీని తమిళనాడులో కలుపుకొండి

-సజ్జలకు బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 8 ఏళ్లయిపోయిన తరువాత మళ్లీ కొత్త మాటలు వినిపిస్తున్నాయి. తమది ఇప్పటికీ సమైక్య నినాదమే అని అవకాశం దొరికితే ఏపీ తెలంగాణలను కలిపే ప్రయత్నం చేస్తామని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అనడంతో దీనిపై చర్చ మొదలైంది. అయితే తెలంగాణలోని పాలక టీఆర్ ఎస్ పెద్దలు దీన్ని పెద్దగా పట్టించు కోకపోయినా బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాత్రం దీనిపై మరో రకంగా స్పందించారు. కావాలంటే ఏపీని తమిళనాడులో కలుపుకోవాలంటూ సజ్జలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.తెలంగాణ విషయం లో సజ్జల మాటలు సరి కాదని... జగన్ తన సలహాదారును మార్చుకో వాలని ధర్మపురి అరవింద్ సూచించా రు. మద్రాస్ ప్రావిన్స్ నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినందున ఇప్పుడు సజ్జల అలాంటి కోరిక ఉంటే ఏపీని తమి ళనాడులో కలుపుకోవాలన్నారు.అంతే తప్ప తెలంగాణ జోలికి రావొద్దని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యక్తిని ఎందుకు సలహాదారుడిగా పెట్టుకున్నా రంటూ ఆయన ఏపీ సీఎం జగన్మో హన్ రెడ్డిని ప్రశ్నించారు. తక్షణమే జగన్ తన సలహాదారుడిని మార్చు కోవాలని సూచించారు.మరోవైపు తెలంగాణ సీఎం కేసీఆర్పైనా అర్వింద్ మండిపడ్డారు.. ఉపాధి హామీ పథకం నిధులను కాళేశ్వరం ప్రాజెక్టు కోసం మళ్లించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి నోటీసులు అందుకోవడం సిగ్గుచేటని ఎంపీ అరవింద్ అన్నారు. మద్యం వ్యాపారం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు కానీ పేదలకు ఇచ్చేందుకు మాత్రం నిధుల్లేవని ఆయన ఎద్దేవా చేశారు.ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తామంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ భగీరథ' ఇప్పటికీ పూర్తికాలేదని కానీ కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ జల్' పథకం ద్వారా దేశంలో 50 శాతం పేదలకు నీటిని అందజేస్తోందని అన్నారు. ప్రధాని మోడీ 24 దేశాలకు వ్యాక్సిన్ పంపితే కేసీఆర్ రూ. 24 వేల కోట్ల అవినీతి సొమ్ము విదేశాల్లో దాచుకున్నారని ఆరోపించారు. మరో 9 నెలల్లో కేసీఆర్ గద్దె దిగడం ఖాయమని ఆయనన్నారు.

18న జరిగే జర్నలిస్టుల మహాసభలను జయప్రదం చేయండి

- ఉమ్మడి జిల్లాల జర్నలిస్టులు భారీగా తరలిరండి

- ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సన్నాహక సమావేశంలో ఆకుతోట ఆదినారాయణ

ఖమ్మం, డిసెంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 18న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ సభలకు జర్నలిస్టులు భారీగా తరలిరావాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మం డిపిఆర్సి భవనంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సన్నాహక సమావేశం యూనియన్ ఉపాధ్యక్షులు వెన్నెబోయిన సాంబశివ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాల జర్నలిస్టులు 18న ఖమ్మం ఎన్ఆర్ గార్డెన్ లో జరిగే సభలకు భారీగా తరలిరావాలన్నారు. మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో ఏర్పాటైన జర్నలిస్టుల యూనియన్ అనేక సంక్షేమ పథకాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ సహకారంతో వారికి అండగా నిలుస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమాభివృద్ధి కోసం యూనియన్ నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. 18న జరిగే ఉమ్మడి జిల్లాల మహాసభలలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర మీడి యా అకాడమి చైర్మన్ అల్లం నారా యణ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాగర్ తో పాటు సంఘం రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర మేయర్ పునకోల్లు నీరజ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభల విజయవంతం కోసం వివిధ విభాగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 18 ఆదివారం ఉదయం 10 గంటల నుండి జరిగే ఈ సభలకు జర్నలిస్టులు సకాలంలో హాజరు కావాలని ఆకుతోట ఆదినారాయణ పిలుపుని చ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా నాయకులు జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్ రెడ్డి, రామిశెట్టి విజేత, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, శెట్టి రజినీకాంత్, సంతోష్, ఉపేందర్, భాస్కర్, పిన్నెల్లి శ్రీనివాస్, సత్తుపల్లి డివిజన్ నాయకులు తోట కిరణ్, ఆసోతు వెంకటేశ్వరావు, యంగల సురేష్, మధిర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దనిశెట్టి శ్రీనివాసరావు, వినోద్, పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దానకర్ణ, ఉపేందర్, ఇల్లందు డివిజన్ నాయకులు శోభన్, గుర్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో పదోన్నతలకు చెక్..! న్యాయం చేయాలని వినతి పత్రం అందజేత

హైదరాబాద్, డిసెంబర్ 10:హైదరాబాద్ జిల్లాలోని విద్యాశాఖలో దాదాపు 8 ఖాళీలను డైరెక్టు నోటిఫికేషన్ ప్రకటించడంపై టీఎన్జీవో జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం నాయకత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్‌కు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా గతంలో విద్యాశాఖలో 11 ఖాళీలుండగా..ఇందులో మూడింటిని కారుణ్య నియమాకాలకు కేటాయించగా..మిగతా 8 పోస్టులను కూడా ఇటీవల టీఎన్వీఎన్సీ నోటిఫికేషన్ కలువడంపై టీఎన్జీవో జిల్లా, కేంద్ర నాయకత్వానికి..టీఎన్జీవో జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఆర్ రాజ్‌కుమార్, ఎం.భాస్కర్ తదితరులు విన్నవించారు.

ఇప్పటికైన కిందస్థాయి ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతలు పొందేందుకు ఆ ఎనిమిది పోస్టులు ఉపయోపడతాయని, అందువల్ల టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, కేంద్ర నాయకులు మామిళ్ల రాజేందర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

దీంతో ఇప్పటికే ఉన్నతాధికారులు ఫిర్యాదులు చేశామని టీఎన్జీవో నాయకులు చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు సైతం ఉద్యోగులకు సరైన న్యాయం దక్కేలా చూస్తామని చెబుతుండటం గమనార్హం. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఖాళీల్లో 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కు, మరో 70 శాతం పోస్టులను పదోన్నతలకు కేటాయించాలని ఉన్నట్లు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం నాయకులు చెబుతుండటం గమనార్హం.

ఆర్ఎంపీ వైద్యం వికటించి.. ఇద్దరు మృతి..

అమరావతి: డిసెంబర్ 10:ఆర్ ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం వికటించి ఇద్దరు మృతిచెందగా, మరికొంత మంది పరిస్థితి విషమంగా ఉన్న ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి జిల్లా ఓబులదేవల చెరువులో నెలకొంది. ఆర్ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం వికటించి ఇద్దరు మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. ఈ ఘటన ఓడీసీ మండలం కుంట్లపల్లిలో చోటు చేసుకుంది. మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న నుమారు 40మంది ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదించారు. వీరందరికీ ఇంజక్షన్ ఇవ్వగా రెండు రోజులకు నడవలేని స్థితికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైద్యం వికటించి రాత్రి ఇద్దరు మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో చనిపోయిన వారు పొప్పూరప్ప, రామప్పలుగా గుర్తించారు.

విశాఖ ఉక్కు కొత్త రికార్డు.. బ్లాక్‌ఫర్నేస్ 2లో 16,200 టన్నుల ఉత్పత్తి

అమరావతి: డిసెంబర్ 10: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మరో కొత్త రికార్డు సృష్టించి వార్తల్లోకెక్కింది. ఓ పక్క విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన నేపద్యంలో వద్దని కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగ పోరాటం చేస్తున్న ఉక్కు కర్మాగారం ఉత్పత్తి నేపద్యంలోరికార్డులపై రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఉత్పాదకతో హాట్ మెటల్ బ్లాక్‌ఫర్నేస్ 2 కృష్ణ వినూత్నమైన రికార్డును సొంతం చేసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ బ్లాస్టు ఫర్నేస్ 2 (కృష్ణ) ప్రారంభం నుంచి మొదటి సారి గత మూడు రోజుల్లో ప్రతి రోజూ 8,000 టన్నులకు పైగా హాట్ మెటల్‌ను స్థిరంగా ఉత్పత్తి చేయడం చేస్తుంది. దీంతో మరో కొత్త రికార్డుకు నాంది పలికినట్లు అయ్యింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన బ్లాస్టు ఫర్నేస్2 (కృష్ణ) 2022 డిసెంబరు 6,7,8తేదీల్లో వరుసగా 8,030, 8,100, 8,500 టన్నుల ఉత్పత్తిని సాధించడం విశేషం.

బ్లాక్ ఫర్నేస్ కార్మికులు, అధికారుల సమిష్టి కృషి దీనికి కారణంగా చెబుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం డిసెంబరు 8వ తేదీన 16,200 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తినిఆ సాధించడం ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. ఇదొక ఘన కీర్తిగా విశాఖ ఉక్కు కార్మాగారం పేర్కొంది. అంతకు ముందు బ్లాక్ ఫర్నేస్ 1,2 కలిపి ఈనెల 8వ తేదీన సాధించినర 15,700 టన్నులు సాధించిన మునుపటి ఉత్తమ రోజువారీ హాట్ మెటల్ ఉత్పత్తి రికార్డును తిరగారసిన ఘనత ను సొంతం చేసుకున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం సీఎండీ అతుల్ భట్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఏకే సక్సేనాలు కొత్త రికార్డుకు కారణమైన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

1392 జూనియర్ లెక్చరర్ల భర్తీకి నోటిఫికేషన్.. ఈనెల 16నుంచి దరఖాస్తుల ప్రక్రియ

హైదరాబాద్, డిసెంబర్ 10: ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారిగా జూనియర్ లెక్చరర్ల భర్తీకి తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ జారీ చేసింది. వరుస నోటిఫికేషన్లతో నియామక ప్రక్రియను పరుగులు పెట్టిస్తున్న ప్రభుత్వం శుక్రవారంనాడు 1392 పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 16నుంచి దరఖాస్తుల ప్రక్రియకు నిర్ణయించింది. 2008లో ఉమ్మడి రాష్ట్రంలో 1100 జూనియర్ లెక్చరర్ల భర్తీకి నోటిఫికేషన్ తర్వాత మరోసారి ఇంత పెద్ద మొత్తంలో జేఎల్ భర్తీ ఇదే కావడం గమనార్హం. ఈ నెల 16నుంచి జనవరి 6వరకు దరఖాస్తులను స్వీకరించేందుకు టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఆన్‌లైన్‌లో ఉంచనున్నారు.

అరబిక్ 2, బోటనీ 113, బోటనీ ఉర్దుమీడియం 15, కెమిస్ట్రీ ఉర్దూ మీడియం 19, సివిక్స్ మరాఠీ మీడియం 1, కామర్స్ 50, కామర్స్ ఉర్దూ మీడియం 7, ఎకనామిక్స్ 81, ఎకనామిక్స్ ఉర్దూ మీడియం 7, ఇంగ్లీష్ 153, ఫ్రెంచ్ 2, హిందీ 117, హిస్టరీ 77, హిస్టరీ ఉర్దూ 17, హిస్టరీ మరాఠీ 1, మ్యాథమెటిక్స్ 154, మ్యాథమెటిక్స్ ఉర్దూ 9, ఫిజిక్స్ 112, ఫిజిక్స్ ఉర్దూ మీడియం 18, సంస్కృతం 10, తెలుగు 60, ఉర్దూ 28, జియాలజీ 128, జియాలజీ ఉర్దూ 18 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ వెల్లడించింది.

ఆహ్వానం తెలంగాణ రచయితల వేదిక
బాల సాహిత్య సదస్సు - కార్యశాల
తేది : 11-12-2022 ఆదివారం ఉ॥ 10-00 గం॥ల నుండి
వాసాల సర్వయ్య వేదిక
సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, కొత్తపల్లి, కరీంనగర్.
ప్రారంభ సభ :
ఆహ్వానం : కొండి మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - తెరవే
సభాధ్యక్షులు :
గాజోజు నాగభూషణం, తెరవే రాష్ట్ర అధ్యక్షులు
సదస్సు ప్రారంభకులు :
గాజుల శ్యాంప్రసాద్ లాల్, అడిషనల్ కలెక్టర్, కరీంనగర్.
ముఖ్యాతిథి :
డా॥ పత్తిపాక మోహన్, కేంద్ర సాహిత్య అకాడమీ, బాల సాహిత్య పురస్కార గ్రహీత
విశిష్ట అతిథులు :
జూకంటి జగన్నాథం, అధ్యక్షులు, అఖిల భారత తెరవే
డా॥ పి. ఫాతిమా రెడ్డి, వైస్ఎన్, సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ & ప్యారడైజ్ విద్యాసంస్థలు
వక్త : బి.ఆర్.శర్మ, ప్రముఖ బాల సాహితీవేత్త
అంశం : బాల సాహిత్యం - నేటి ఆవశ్యకత
వక్త : డా॥ వాసరవేణి పరశురాం, బాల సాహితీవేత్త
అంశం : బాల సాహిత్యం - కవిత్వం, బాలగేయాలు
భోజన విరామం
రెండవ సమావేశం
వక్త : డా॥ బి.బి.ఎస్. స్వామి, ప్రముఖ కథా రచయిత
అంశం : బాల సాహిత్యం - కథల్లో బాలల జీవన చిత్రణ
బాల సాహిత్య రచన - మెలకువల కార్యశాల
ముగింపు సభ : సా॥ 4-00 గం॥లకు
ముఖ్యాతిథి :
యం. వేద కుమార్, సంపాదకులు, దక్కన్ లాండ్ మాసపత్రిక
విశిష్ట అతిథులు :
కందుకూరి అంజయ్య, అధ్యక్షులు, తెరవే - కరీంనగర్.
బూర్ల వేంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు - తెరవే
కూకట్ల తిరుపతి, రాష

టిఎస్ యుటిఎఫ్ పెద్దవంగర మండల నూతన కమిటీ ఎన్నిక

దర్మారపు రమేష్, ప్రధాన కార్యదర్శి

కోట జనార్ధన్, అధ్యక్షుడు

మహబూబాబాద్, డిసెంబర్ 10:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) పెద్దవంగర మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న ఎన్నిక పరిశీలకులుగా పాల్గొని కమిటి ఎన్నికను పూర్తి చేయటం జరిగింది. ఈ కమిటి

నూతన అధ్యక్షుడిగా కోట జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా దర్మారపు రమేష్, ఉపాధ్యక్షుడు చంద్రగిరి ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు నాగిని స్రవంతి, కోశాధికారి అలువాల అజయ్ కుమార్ ఎన్నికైనారు... ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బదీలీలు, ప్రమోషన్ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని,జి వో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు..

ఇచ్చిన హామీలు నెరవేర్చిన సీఎం జగన్ : మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి: డిసెంబర్ 10:గుంతకల్లు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. శనివారం ఉదయం గుంతకల్లులో మంత్రి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన నినాదం 175కు 175, అందుకోసం మాకు అప్పగించిన బాధ్యతలు మేరకు కార్యకర్తలతో సమావేశం అవుతున్నాం అన్నారు. గతంలో గుంతకల్లు నియోజకవర్గం జిల్లాలోనే అత్యధిక మెజారిటీ సాధించిందని, ఎన్నికలు హామీలు సీఎం జగన్ 98.44 శాతం నెరవేర్చారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇచ్చిన ఎన్నికల హామీలు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లిన పరిస్థితి లేదన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఏ కష్టం తెలియకుండా పాలన సాగించారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చెపితే ఆరోగ్య శ్రీ గుర్తొస్తుంది, సీఎం జగన్ పేరు చెపితే నవరత్నాలు గుర్తొస్తాయి అన్నారు. మరి చంద్రబాబు పేరు చెపితే గుర్తొచ్చే ఒక్క గొప్ప విషయం లేదన్నారు. పచ్చ మీడియా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కష్టపడుతోందని, వారంతా ఎంత ప్రయత్నించినా చంద్రబాబు ముఖ్యమంత్రి కాలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్యా, స్థానిక ఎమ్మెల్యే వై వెంకటరామరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కే.జే కుమార్, స్థానిక ఎంపి తలారి రంగయ్య, చిత్తూరు ఎంపీ ఎన్. రెడ్డప్ప, అనంతపురం జెడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ, చిత్తూరు జెడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చిన రాహుల్ గాంధీ.. బాలికలను హెలికాప్టర్ లో తిప్పిన కాంగ్రెస్ అగ్రనేత

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ముగ్గురు బాలికలను హెలికాప్టర్ లో తీసుకెళ్లి వారి కోరికని నెరవేర్చారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం గుడ్లి వద్ద 20 నిమిషాల పాటు బాలికలను హెలికాప్టర్ లో తిప్పారు. భారత్ జోడో యాత్రలో భాగంగా నవంబర్ 29న ఉజ్జయినిలో రాహుల్ పర్యటిస్తున్న సమయంలో.. సీతల్ పటిదార్ అనే ఏడో తరగతి చదువుతున్న బాలిక, 10వ తరగతి విద్యార్థిని అంతిమా పన్వర్, గిరిజ పన్వర్ కలిశారు. ఓ సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా వీరు తమను పరిచయం చేసుకున్నారు.వారి కలలు, ఆకాంక్షలు, చదువుల గురించి ఆ సందర్భంలో రాహుల్ అడిగి తెలుసుకున్నారు. తాము రాహుల్ తో కలసి హెలికాప్టర్ రైడ్ చేయాలని అనుకుంటున్నట్టు వారు చెప్పారు. త్వరలోనే దీన్ని సాధ్యం చేస్తానని రాహుల్ హామీ ఇచ్చి ముందుకు సాగిపోయారు. దాన్ని ఎట్టకేలకు నెరవేర్చారు. వారిని హెలికాప్టర్ లో ఎక్కించుకుని, టెక్నికల్ విషయాలను పైలట్ తో కలసి రాహుల్ వివరించారు. వారికి చాక్లెట్లు కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా ఫోటోలు కూడా తీసుకున్నారు. కుటుంబ సభ్యుల ఒత్తిడితో కాకుండా, తమకు నచ్చిన కెరీర్ ఎంపిక చేసుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని రాహుల్ వారిని ప్రోత్సహించారు.



పెరుగుతున్న గుండెపోటు.. ఆందోళనలో భారతీయులు..!

- లోకల్ సర్కిల్స్ సర్వేలో వెల్లడి

హైదరాబాద్ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):గుండెపోటుతో మరణించారనే వార్త ఒకప్పుడు చాలా అరుదుగా వినిపించేది. అది కూడా ముసలితనంలో ఉన్నవారిలో కన్పించేది. కానీ ఇప్పుడు మాత్రం గుండెపోటు అనే మాట ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట వినాల్సి వస్తుంది. అది కూడా చిన్న.. పెద్ద అని తేడా లేకుండా వస్తుండటం ప్రతి ఒక్కరినీ కలవరపాటుకు గురి చేస్తోంది.ఇటీవల కాలంలో భారత్ లో గుండెపోటు మరణాలు.. స్ట్రోక్ కు గురవుతున్న వారి సంఖ్య ఊహించని స్థాయిలో పెరిగిపోయిందని లోకల్ సర్కిల్స్ సర్వేలో వెల్లడైంది. 357 జిల్లాలకు చెందిన 32 వేల మంది ప్రజల అభిప్రాయాన్ని సేకరించి నివేదికను తయారు చేశారు. ఈ సర్వే ప్రకారం.. తమ పరిచయస్తుల్లో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ కోవిడ్ బారిన పడిన వారు 61శాతం ఉన్నారని చెప్పారు.28 శాతం మంది తీవ్రంగా వైద్య పరిస్థితులు అనుభవించినప్పటికీ కోవిడ్ బారిన పడలేదని వెల్లడించారు. 62 శాతం మంది రెండు సార్లు టీకాలు వేయించుకున్నట్లు చెప్పారు. 11 శాతం మంది ఒకే డోస్ టీకాలు తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే 8 శాతం మంది టీకాలు వేసుకోలేదని తెలిపారు.గుండెపోటుకు గురైన వారిలో టీకాలు వేయించుకున్న వారితో పాటు వేయించుకోని వారు సైతం ప్రభావితమైనట్లు సర్వేలో వెల్లడైంది. సుమారు 51 శాతం మంది పౌరులు గత రెండేళ్లలో తమ సన్నిహితులు ఒకరు లేదా అంత కంటే ఎక్కువ మంది గుండెపోటు లేదా మెదడు స్ట్రోక్.. రక్తం గడ్డకట్టడం.. నరాల సంబంధిత సమస్యలు.. క్యాన్సర్ సంబంధిత వ్యాధితో.. ఆకస్మిక పరిస్థితులకు గురైనట్లు వెల్లడించారు.ఆరోగ్యవంతమైన యువకులు.. మధ్య వయస్సు గలవారు.. పురుషులు.. స్త్రీలు అనేక మంది మరణించినట్లు వెల్లడించారు. గత మూడు నెలల కాలంలో ఈ ఆకస్మిక మరణాలు ఎక్కువగా నమోదైనట్లు పేర్కొన్నారు. జిమ్.. డాన్స్ చేసేటప్పుడు.. నడక వంటి శారీరక శ్రమలో నిమగ్నమైన సమయంలో గుండెపోటుకు గురయ్యారని వెల్లడించారు.ఈ సమయంలో వారంతా ఆందోళనకు గురి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. అయితే కోవిడ్ టీకాలు వేయించుకున్న వారికి.. టీకాలు వేయించుకోని వారికి గుండెపోటు సంబంధిత విషయాల్లో పెద్దగా తేడా ఏమీ లేదని సర్వేలో వెల్లడైంది. అయితే టీకాలు తీసుకున్న వారు గుండెపోటుకు గురైనప్పటికీ ఎక్కువగా కోలుకున్నారని తేలింది.తీవ్రమైన కోవిడ్ కు గురై ఆస్పత్రిలో చేరిన వారిలో 20 శాతం నుంచి 30 శాతం వరకు ట్రోపోనిన్ స్థాయిలు పెరగడం.. సిరల థ్రోంబో ఎంబోలిజం.. గుండెపోటు.. అరిథ్మియాల ద్వారా మయోకార్డియల్ ప్రమేయం ఉన్నట్లు రుజువు ఉందని ప్రభుత్వ మార్గదర్శకాలు చెబుతున్నాయి.కోవిడ్ లేదా దాని సంబంధిత వ్యాధుల సమస్యలను సాధ్యమైనంత వరకు తగ్గించేలా కోవిడ్ రీఇన్ఫెక్షన్లను నివారించాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ సర్వేలో వెల్లడైన విషయాలను లోకల్ సర్కిల్ త్వరలోనే ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ వివరాలను పరిశీలించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జియో సైంటిస్టుల 46వ ఓరియంటేషన్ కోర్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:ఈ రోజు శుక్రవారం 09-12-2022 జి.యస్.ఐ శిక్షణా సంస్థ, బండ్లగూడ (నాగోల్) కార్యాలయం, ఓ.వా. కృష్ణన్ ఆడిటోరియంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ చేయబడిన 46వ బ్యాచ్ జియో సైంటిస్టుల కోసం ఓరియంటేషన్ కోర్సు ముగింపు కార్యక్రమము నిర్వహించారు. 46వ బ్యాచ్ కు చెందినా మొత్తం 64 మంది జియో సైంటిస్టులు ప్రొఫెషనల్ జియాలజిస్టులుగా మారడానికి దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలలో సుమారు 11 నెలల సుదీర్ఘ కాలం పాటు శిక్షణా సంస్థ ద్వారా విస్తృతంగా శిక్షణ పొందారు. డాక్టర్ ఎస్. రాజు, డైరెక్టర్ జనరల్ జీఎస్ఐ అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, సదరన్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్ మరియు డైరెక్టర్లు, శిక్షణా సంస్థల డైరెక్టర్లు మరియు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

కోర్సు యొక్క ముగింపు సెషన్ శ్రీ శ్యామ ప్రసాద్ భూటియా, డైరెక్టర్ హైదరాబాద్ ద్వారా కోర్సు వివరాలు అందించారు

శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-ఎ, మాటాడుతూ 11 నెలల పాటు సాగిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అధికారులందరినీ అభినందించారు. క్రమశిక్షణ, అలంకారం మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు మరియు కెరీర్ అభివృద్ధిలో దాని ప్రాముఖ్యతను చర్చించారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు శిక్షణ సమయంలో వారు నేర్చుకున్న సాంకేతికతలను ఉపయోగించాలని జియాలజిస్టులకు సూచించారు.

డా. రాజు, డైరెక్టర్ జనరల్, తన ప్రసంగంలో జి.యస్.ఐ అత్యుత్తమ జియోసైన్స్ ఆర్గనైజేషన్ అని, వివిధ జియోసైన్స్ డొమైన్లలో అద్భుతమైన అధికారుల బృందం ఉందని పేర్కొన్నారు. ఆత్మగౌరవాన్ని, సంపూర్ణ వృత్తి నైపుణ్యాన్ని కాపాడుకోవాలని, దేశాభివృద్ధికి దోహదపడే ఖనిజ నిక్షేపాల అన్వేషణకు తమ వంతు కృషి చేయాలని ఆయనఅధికారులకు సూచించారు. ఈ భౌగోళిక శాస్త్రవేత్తలు సంస్థ యొక్క భవిష్యత్తు అని డాక్టర్ గా. రాజు వ్యక్తం చేశారు..శ్రీ ఆర్. విజయ్ కుమార్, డైరెక్టర్, జిఎస్ఐటిఐ, హైదరాబాద్ ప్రతిపాదించిన కృతజ్ఞతా ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది

ఆంధ్ర ప్రదేశ్‌లో యదేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన

-పట్టించుకోని పాలకులు...బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్న అణగారిన ప్రజలు

- ఐహెచ్ఆర్ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు

అమరావతి జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మానవ హక్కుల ఉల్లంఘన యదేచ్ఛాగా జరుగుతుందని ఐహెచ్ఆర్ఏ ఆందోళన వ్యక్తం చేసింది.ముఖ్యంగా దళితులూ, ఎస్టి బిసి వర్గాల పై అధికార పక్షం ఎంఎల్ఏలు, ప్రజా పతినిదులు నాయకులు బెదిరింపులకు,దాడులకు పాల్పడటం, వారికి పోలీసులు వత్తాసు పలకడం తో వారు సరైన రక్షణ లేక బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారని ఐహెచ్ఆర్ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు పేర్కొన్నారు.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని గుంటూరు జిల్లా మినుకొండ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రము లో రైతుల ఆత్మా హత్యలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారుఏపీలో కొనసాగుతున్న లైంగిక దాడుల పరంపర సభ్యసమాజం తలవంచుకునేలా రోజుకో ఘటన కలకలం రేపుతుంది. మృ(మ)గాళ్లు రెచ్చిపోయి దారుణాలకు ఒడిగట్టుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ దేవుడెరుగు, కాని రాష్ట్రము అత్యాచాలు, ఆత్మహత్యలు, అరాచకాలకు నిలయం అవడం ఆందోళన కలిగిస్తుందన్నారు.ఏపీలో మహిళలకు రక్షణ లేదని, 800 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు లేవని మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, ఒక నెలలో మహిళలపై డజన్ల కొద్ది దుర్ఘటనలు నమోదు కావడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనమన్నారు. ఒక్క కేసులో వేగవంతంగా పురోభివృద్ధి చూపి శిక్ష పడటం కాదు మిగతా కేసుల విషయం లో అలాగే జరుగాలన్నారు. ప్రతి ఒక్కరిలో సామాజిక పరివర్తన ప్రయత్నం అవసరమని అన్నారు.సీఎం జగన్ కనీసం బాధితులను పరామర్శించలేదని విమర్శించారు.ఒక విదంగా చెప్పాలంటే రాష్ట్రము లో పొలిసు వ్యవస్థ నిర్వీర్యమైపోయిందన్నారు. డాక్టర్ సుధాకర్ లాంటి ఘటనలు అనేకం జరిగాయని, వీటికి జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని తిరుపతి నాయుడు ప్రశ్నించారు. గత నెలలో 26 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము రైతుల ఆత్మా హత్యల్లో దేశం లో మొదటి స్థానం లో ఉందని స్వయానా కేంద్ర మంత్రి పార్లమెంటు నిండు సబలో పేర్కొనడ సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమం లో ఐహెచ ఆర్ఏ ప్రతినిదులు చిన్నేరు కోటయ్య, బి.కుమార్, ఏ.మంగమ్మ,కిన్నెరా, బోనబోయిన రాము, బి.సత్యం, కే.చందు,రాజ్య లక్ష్మి,బి.సుజాత, వై.తెజావతి,ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.అనంతరం తిరుపతి నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు.

బీఆర్ఎస్‌తోనే దేశ పురోగతి : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్, డిసెంబర్ 10: ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు సింగరి హేమంత్, వారి అనుచరులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ ప్రగతి దేశానికి నేడు రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ లాగే తమకు అభివృద్ధి కావాలని దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ తోనే దేశ పురోగతి సాధ్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మంత్రి పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో రెంజర్ల సర్పంచ్ ఆకుల రాజారెడ్డి, ముప్కాల్ మండల ఎంపీపీ సామ పద్మా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.. కలెక్టర్ వెంకటరమణ రెడ్డి

తిరుపతి డిసెంబర్ 10: మాండూస్ తుఫాన్ తీరం దాటిన నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు అని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా నీటి కుంటలు చెరువులు నిండి ముంపుకు ప్రాంతాలు, కాజ్ వేలు కోతలకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి సూచించారు. 26 మందితో ఎన్డిఆర్ ఎఫ్ టీమ్‌ను నాయుడుపేట వద్ద, 32 మందితో ఎస్ డి ఆర్ ఎఫ్ టీమ్ గూడూరు వద్ద అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు కొరకు ఏర్పాటు చేశామన్నారు. మట్టి మిద్దెలు పూరి గుడిసెలు వంటివి వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్న వాటిలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వసతులు కల్పించాలన్నారు. మండల అధికారులు గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తుఫాను ప్రభావంతో నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, తెగిన రహదారులు కుంటలను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. జిల్లాలో 126 పునరావాస కేంద్రాలు సిద్ధం చేశామని, 9.45 గం. వరకు నాలుగు పునరావాస కేంద్రాలలో 264 మందికి వసతి కల్పించామన్నారు. 24 లీ7 కంట్రోల్ రూమ్ లు అప్రమత్తంగా పనిచేయాలి అన్నారు. సముద్ర తీర ప్రాంత మండలాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాద స్థాయిలో ఉన్న చెరువులు, వాగులు, ట్యాంకుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటి మరమ్మతుకు చర్యలు చేపట్టాలి, ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదన్నారు.

విడాకుల కోసం 'వెయిట్' చేయాల్సిన పనిలేదు : కేరళ హైకోర్టు..!

కోయంబత్తూర్ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పాశ్చాత్య దేశాల్లో పెళ్లి.. విడాకులు అనేది చాలా కామన్ అయిపోయింది. ఆయా దేశాల్లో సహజీవనం.. రెండు.. మూడు పెళ్లిళ్లు.. మళ్లీ మళ్లీ విడాకులు అనేవి తరుచూ చూస్తూనే ఉంటాం. ఇక ఈ సంస్కృతి భారత్ లోనూ క్రమంగా విస్తరిస్తోంది. పాశ్చత్య కల్చర్ మాయలో పడుతున్న మనోళ్లు సైతం పెళ్లి వ్యవస్థను బీటలు వారుస్తున్నారు.ఈ క్రమంలోనే భారత్ లోనూ ఇటీవలి కాలంలో విడాకులు సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఒకరి స్వేచ్ఛను మరొకరు కట్టడి చేయకూడదనే భావనతో కోర్టులు సైతం విడాకుల విషయంలోనూ సానుకూలత చూపిస్తున్నాయి. మహిళలు సైతం సొంతం నిర్ణయాలు తీసుకునే స్థాయికి.. ఒకరిపై ఆధారపడి జీవించే స్థాయికి ఎదిగారు. మగవాళ్లకు తామేమీ తీసిపోమనే భావన వారిలో ఇటీవలి కాలంలో బలంగా నాటుకుపోతుంది.ఇంటి పనులు.. పిల్లల బాధ్యతను తామొక్కరే ఎందుకు మోయలనే భావనలో భార్యలోనూ.. తానెక్కొడినే సంపాదించాలా? అనే భావన భర్తలోనూ కన్పిస్తోంది. దీనికి తోడు వ్యక్తిగత స్వేచ్ఛ ఇరువురిలోనూ పెరగడంతో ఇది కాస్తా అక్రమ సంబంధాలకు సైతం దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో పెళ్లి బంధం క్రమంగా బీటలు వారుతోంది.ఇక విడిపోవాలని జంటలు ఫిక్సయిన తర్వాత విడాకులు ప్రాసెస్ అనేది చాలా జఠిలంగా మారుతోంది. పలుసార్లు కౌన్సిలింగ్.. వాయిదాల పేరుతో జంటలను లాయర్లు.. కోర్టులు ముప్పుతిప్పలు పెడుతున్నాయి. విడిపోయే జంట ఆర్నెళ్లు కలిసి ఉండాలనో.. లేదంటే సంవత్సరం పాటు విడిగా ఉండాలనో నిబంధనలు సైతం ఆ జంటలకు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి.హిందూ వివాహ చట్టం.. ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం భార్యభర్తలు విడాకుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే క్రైస్తవ వివాహ చట్టంలో దీనికి తావు లేకుండా పోయింది. క్రైస్తవ చట్టం 1869 నిబంధనల ప్రకారం విడాకులు తీసుకునే జంట కనీసం ఏడాది పాటు విడిగా ఉండాలి. గతంలో ఈ వ్యవధి రెండేళ్లు ఉండేది. అయితే విడాకుల కోసం ఏడాది విడిగా ఉంటే సరిపోతుందని 2010లో నిబంధనలను కేరళ హైకోర్టు సవరించింది.తాజాగా అదే నిబంధనను అదే కోర్టు కొట్టివేసింది. విడాకులు కోరే దంపతులు ఖచ్చితంగా విడిగా ఉండాలన్న నిబంధనేమీ లేదని.. ఇది విడాకులను నియంత్రించే విధంగా ఉందని ధర్మాసనం పేర్కొంది. అందుకే ఏడాది పాటు విడిగా ఉండాలన్న నిబంధనను కొట్టి వేస్తున్నట్లు కేరళ హైకోర్టు విడాకులపై కీలక తీర్పును వెలువరించింది. దీంతో క్రైస్తవులు సైతం ఎప్పుడంటే అప్పుడు విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కే ఛాన్స్ దక్కింది.

డెంటిస్ట్ వైశాలి కేసు.. నవీన్ రెడ్డి సహా 16మందిపై కేసు నమోదు

రంగారెడ్డి, డిసెంబర్ 10:రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో నిన్న సుమారు వంద మంది అనుచరులతో వచ్చిన నవీన్ రెడ్డి వైశాలి ఇంటిపై, కుటుంబ సభ్యులపై దాడి చేసి ఆమెను తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ కిడ్నాప్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో నవీన్ రెడ్డి సహా మొత్తం 16 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా నిందితులపై పీడీ యాక్ట్ కూడా పెడతామని పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం వైశాలి మాట్లాడలేని స్థితిలో ఉందని తెలిపారు. ఓ వైపు వైశాలిని 2021 ఆగస్టులోనే పెళ్లి చేసుకున్నానని నవీన్ రెడ్డి చెబుతుండగా..ఆ మాటల్లో వాస్తవం లేదని వైశాలి తల్లిదండ్రులు తెలిపారు. తమను తమ కూతురిని ప్రేమ పేరుతో నవీన్ రెడ్డి తీవ్ర వేధింపులకు గురి చేశాడని ఆరోపిస్తున్నారు.

మ్యూచువల్ ఫండ్లలో రూ.40 లక్షల కోట్లు దాటిన పెట్టుబడులు

హైదరాబాద్, డిసెంబర్ 10:మ్యూచువల్ ఫండ్స్‌పై ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరుగుతున్నది. దీనికి నిదర్శనంగా రికార్డు స్థాయిలో పెరిగిన పెట్టుబడులను చెప్పుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో అసెట్ అండర్ మేనేజిమెంట్ (ఏయూఎం) దాదాపు రూ.40 లక్షల కోట్ల మార్క్ దాటింది. గత 4 ఏండ్లలో ఏయూఎం రూ. 24 లక్షల కోట్ల నుంచి రూ.40.37 లక్షల కోట్లకు చేరుకున్నది. గత అక్టోబర్ నెలతో పోలిస్తే గత నెలలో ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడులు 76 శాతం తగ్గాయి. దీనికి ప్రాఫిట్ బుకింగ్ కారణమని మార్కెట్ పరిశీలకులు చెప్తున్నారు.

అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) ప్రకారం, నవంబర్ నెలలో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఏయూఎం రూ. 40.37 లక్షల కోట్లుగా ఉంది. అక్టోబర్‌లో ఇది రూ.39.50 లక్షల కోట్లు. ఇదే కాలంలో ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడి దాదాపు 76 శాతం క్షీణించి రూ.2,258 కోట్లకు చేరుకున్నది. అక్టోబర్‌లో ఇన్వెస్టర్లు రూ.9,390 కోట్లను ఈ ఫండ్స్‌లో పెట్టారు. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ (ఈఎల్ఎస్ఎస్) వంటి క్లోజ్-ఎండ్ ఫండ్‌లు చాలా నిరాడంబరమైన పెట్టుబడులను కలిగి ఉంటాయి.శుక్రవారం నాటి డాటా ప్రకారం, సిప్ ద్వారా పెట్టుబడి గత నెలలో రూ. 13,307 కోట్ల కొత్త జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నది. అక్టోబర్ నెలలో తొలిసారిగా సిప్ పెట్టుబడులు రూ.13,000 కోట్లు దాటాయి. ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడి తగ్గింది. కానీ ఉపసంహరణ లేకపోవడం మంచి పరిణామం. 2021 మార్చి నుంచి 21వ నెలలో నికర పెట్టుబడులు కనిపించాయి. కొంతమంది ఇన్వెస్టర్లు డెట్ ఫండ్స్‌కి మారడంతో గత నెలలో ఇది దిగువకు పడిపోయింది.

మా కౌన్సిలర్లను కొనేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది: ఆప్

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: దేశ రాజధాని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) ఎన్నికల్లో గెలిచిన తమ పార్టీ కౌన్సిలర్లను కొనేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. ఆప్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ మీడియాతో శనివారం మాట్లాడారు. ఢిల్లీలో తమ కన్నా తక్కువ స్థానాల్లో గెలిచి, గతంతో పోల్చితే 80 సీట్లలో ఓడిన బీజేపీ మరోసారి డర్టీ గేమ్స్‌కు తెరతీస్తున్నదని విమర్శించారు. మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, గుజరాత్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన మాదిరిగా తమ కౌన్సిలర్లను కొనేందుకు ప్రయత్నిస్తున్నది ఆరోపించారు. తక్కువ స్థానాల్లో గెలిచినప్పటికీ మేయర్ పీఠం మాదే అని సిగ్గులేని బీజేపీ అంటున్నదని మండిపడ్డారు. వంద కోట్లతో పది మంది ఆప్ ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేపీ రంగం సిద్ధం చేసిందని విమర్శించారు. అయితే నిజాయితీతో అరవింద్ కేజ్రీవాల్ వెంట నిలిచే తమ కౌన్సిలర్లు బీజేపీ కుయుక్తులను ఎప్పటికప్పుడు బయటపెడతారని ఆయన అన్నారు.

మరోవైపు మీడియా సమావేశంలో పాల్గొన్న ఆప్ కౌన్సిలర్లు కూడా బీజేపీపై పలు ఆరోపణలు చేశారు. తమను బెదిరించడంతోపాటు ప్రలోభాలకు బీజేపీ గురిచేస్తున్నదని విమర్శించారు. మేయర్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్ వేస్తే రూ.50 లక్షలు ఇస్తామని బీజేపీ నేతలు ఆఫర్ చేసినట్లు ఆప్ కౌన్సిలర్లు ఆరోపించారు.

బెంగళూరులో డిసెంబరు 16న శ్రీనివాస కల్యాణం

హైదరాబాద్, డిసెంబర్ 10: బెంగుళూరు మహానగరంలో ఈ నెల 16న శ్రీనివాస కల్యాణం జరుపనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 16 న 6నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారి కల్యాణం జరుగనున్నది. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

బెంగళూరు రాంనగర్ స్టేడియంలో వేదిక నిర్మాణం, విద్యుత్, పుష్పాలంకరణలు, భద్రత ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. స్వామి కల్యాణం సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనునన కార్యక్రమాల పై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసు అధికారులతో చర్చించి అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బ్యారికేడ్లు, వీఐపీల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భక్తులు కూర్చునేందుకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. జేఈఓ సమీక్షలో ఎస్ఈ జగదీశ్వర రెడ్డి, వీజీఓ మనోహర్, డీఈ రవిశంకర్ రెడ్డి, శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, శ్రీనివాస కల్యాణం దాత, మాజీ ముఖ్యమంత్రి కుమార స్వామి ప్రతినిధి అశ్విన్, బెంగుళూరు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగం : మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

అమరావతి: డిసెంబర్ 10: నిత్యం విద్యార్థులు క్రీడా సాధన చేసి పతాకాలు సాధించి తద్వారా సమాజ శ్రేయస్ కు ఉపకారం చేస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా క్రీడల్లో సాధన చేసి తల్లిదండ్రులకు, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. మీకు పేరు వస్తే మాకు గుర్తింపునిచ్చినట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. క్రీడా రంగాన్ని ప్రభుత్వం మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. తాము పదవిలో ఉన్నా.. లేకున్నా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అత్తిలిటీకి అసోసియేషన్ కార్యదర్శి సి హర్షవర్ధన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు. అతనెటిక్స్ ప్రతినిధులు ఓబన్న తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనిఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా 29న దేశవ్యాప్త ఆందోళన.. సీపీఐ నేత నారాయణ

తిరుపతి డిసెంబర్ 10: గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఈనెల 29న దేశవ్యాప్త ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అన్నారు. శనివారం తిరుపతి సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ? పార్లమెంటులో ప్రతిపక్షాల వ్యతిరేకించినప్పటికీ ఉమ్మడి పౌరసత్వ బిల్లును ప్రైవేటు బిల్లుగా బిజెపి సభ్యుడు రాజ్యసభలో ప్రవేశ పెట్టడం మోడీ నియంతృత్వానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి పౌరసత్వ బిల్లు అమలు జరిగితే దేశానికే ప్రమాదం ఏర్పడుతుందని చెప్పారు. భారత దేశంలో మోడీ తీసుకుంటున్న నిర్ణయాలతో లౌకిక వాదం, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం తప్పదన్నారు. ఉమ్మడి పౌరసత్వ బిల్లుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన వైఖరి ఏమిటో తక్షణం వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ బిల్లుపై తన పార్టీ పార్లమెంటు సభ్యులకు ఏమి సూచన చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని జాతీయ పార్టీగా కేసీఆర్ ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే బిజెపిని కేంద్రంలో సాగనంపాలంటే బిజెపి వ్యతిరేక కూటమిలో కేసీఆర్ భాగస్వామ్యం కావాలన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించిందన్నారు. తుఫాను కారణంగా శనివారం నుండి కొనసాగాల్సిన పాదయాత్ర రద్దు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. గవర్నర్ల వ్యవస్థ కేంద్రానికి దళారీ వ్యవస్థగా మారిందన్నారు. రాష్ట్రపతి కంటే ముందు ప్రధాని, హోం మంత్రి లకు సమాచారం చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 24 నుండి పాండిచ్చేరిలో సిపిఐ జాతీయ సమితి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, నదియా, నగర కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

మహిళల్లో రోజురోజుకు పెరిగిపోతున్నఅసహనం..కోపం

– అమెరికా కన్సల్టింగ్ రీసెర్చ్ సంస్థ గాలప్ సర్వేలో వెల్లడైంది

న్యూ డిల్లీ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహిళల్లో రోజురోజుకు అసహనం.. కోపం పెరిగిపోతున్నాయని అమెరికా కన్సల్టింగ్ రీసెర్చ్ సంస్థ గాలప్ సర్వేలో తాజాగా వెల్లడైంది. గత పదేళ్ల కాలంలో మహిళల్లో క్రమంగా కోపం పెరుగుతూనే విషయం వెలుగులోకి వచ్చిందని గాలిప్ సంస్థ ప్రకటించింది. కరోనా సమయంలో ఇది రెట్టింపు అయిందని వెల్లడించింది.ఇదే విషయంపై హిప్నోథెరపిస్టు లైఫ్ కోచ్గా పనిచేసే తాషా రెనీ అనే మహిళ తనను తాను ఆత్మ విమర్శ చేసుకుంది. రెండేళ్ల క్రితం వరకు తనకు కోపం అంటే ఏంటో తెలియదని చెప్పింది. అయితే కరోనా కాలంలో కోపం బాగా పెరిగిపోవడాన్ని గుర్తించినట్లు చెప్పుకొచ్చింది. కరోనా నడుమ 'ఇక చాలు' అనే పరిస్థితి వచ్చిందని వాపోయింది.

ఈ సమయంలో తనకు కోపం ఎందుకు వస్తుందనే విషయంపై ఒక జాబితాను రాసుకున్నట్లు చెప్పింది. కోపం వచ్చిన సమయంలో గట్టిగా అరవడం ద్వారా తన కోసం తగ్గినట్లు గుర్తించినట్లు ఆమె వెల్లడించింది. ఇదే విషయంలోపై ప్రపంచంలోని భిన్న ప్రాంతాలకు చెందిన మహిళలతో జూమ్ మీటింగులో మాట్లాడి తమకు కోపం ఎందుకు వస్తుందనే విషయాలను తెలుసుకుంటున్నట్లు పేర్కొంది.అయితే ఇంటా బయటా పెరుగుతున్న ఒత్తిడులే మహిళల్లో కోపం పెరగడానికి కారణమవుతుందని గాలిప్ వరల్డ్ పోల్ గత పదేళ్లలో నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ప్రతి యేటా 150కి పైగా దేశాలకు చెందిన ఒక లక్షా 20వేల మందిని గాలప్ సర్వే నిర్వహించి మహిళల భావోద్వేగాలను తెలుసుకునే ప్రయత్నం చేసింది.2012 నుంచి పురుషులతో పోలిస్తే మహిళల్లో కోపం.. బాధ.. ఒత్తిడి.. ఆందోళన లాంటి నెగెటివ్ భావోద్వేగాలు ఎక్కువగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఇదే సమయంలో పురుషుల్లోనూ గతంతో పోలిస్తే కోపం.. బాధ క్రమంగా పెరిగినట్లు వెల్లడైంది. అయితే మహిళల్లో ఇది కాస్తా ఎక్కువగా ఉందని సర్వేలో వెల్లడైంది.కరోనా సమయంలో మహిళలు ఇంటికే పరిమితం కావడం వల్ల పని ఒత్తిడి పెరిగిపోవడం కూడా ఒక కారణమని తేలింది. గత పదేళ్లలో ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరిగిపోవడం.. ఆర్థిక స్వేచ్ఛ రావడం.. పురుషాధిక్య సమాజం వంటి భావనలు పెరిగిపోవడం వంటి అంశాలు సైతం మహిళల్లో కోపం పెరగానికి కారణమైనట్లు పలువురు మహిళలు సర్వేలో వెల్లడించారు.కాగా ఈ సర్వేలో పాల్గొన్న సగం మంది మహిళలు గడిచిన పదేళ్లలో స్వతంత్రంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరిగిందని వెల్లడించారు. అమెరికా.. పాకిస్తాన్ లోని సగం మంది మహిళలు తమ జీవిత భాగస్వామితో తమ నిర్ణయాలను పంచుకొని నిర్ణయం తీసుకోవడం సులువైందని తెలిపారు.ఇక సోషల్ మీడియా తమ జీవితంపై ప్రభావం చూపిందని చాలా దేశాల్లోని మూడింట రెండొంతుల మహిళలు చెప్పారు. అయితే అమెరికా.. బ్రిటన్లో ఇలా చెబుతున్న మహిళల వాటా 50 శాతం కంటే తక్కువే ఉందని తేలింది. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో కోసం ఆయా దేశాలను బట్టి మారుతున్నట్లు సర్వేలో వెల్లడైంది.ఏది ఏమైనా గత పదేళ్లలో మహిళల్లో కోపం పెరిగిందని మున్ముందు కూడా ఇలానే కొనసాగే అవకాశం ఉందని సర్వేలో వెల్లడి కావడం అందరినీ కలవరపాటుకు గురి చేస్తోంది.

బీయారెస్ సీఎం అభ్యర్థిగా ప్రకాష్ రాజ్..?



హైదరాబాద్ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రకాష్ రాజ్. సినీ జనాలకు పరిచయం చేయనక్కరలేని పారు. ఆయన బహుముఖీయమైన ప్రతిభాపాటవాలు ఉన్న నటుడు. ఆయన భారతీయ నటుడు. అనేక భాషలలో నటించిన అనుభవం ఆయన సొంతం. వెండి తెర మీద ఎంత మంచి నటుడో బయట రాజకీయ సామాజికపరమైన ఆసక్తి ఉన్న మనిషిగా ఆయన్ని చూస్తారు. ముఖ్యంగా మేధావి రాజకీయ నేతగా ఆయన తనను తాను ఇటీవల కాలంలో పరిచయం చేసుకున్నారు.

ఆయన 2019 ఎన్నికల్లో బెంగుళూరు సెంట్రల్ నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఓడారు. ఆయన బీజేపీ వ్యతిరేక భావజాలం నిండా నింపుకున్న నాయకుడు. వామపక్ష భావాలు ఆయనలో ఎక్కువగా కనిపిస్తాయి. ఆయన ఇపుడు కేసీయార్ తో చేతులు కలిపారు. బీయారెస్ జాతీయ పార్టీగా ఆవిర్భవించిన వేళ పార్టీ పేరు జెండా ఆవిష్కరించిన శుభ వేళ కేసీయార్ పక్కనే ప్రకాష్ రాజ్ కూడా ఉన్నారు.ఆయన అందరితో కలిసిమెలిసి తిరుగుతూ సందడి చేయడం ఆకట్టుకుంది. దీన్ని బట్టి చూసిన వారు అంతా బీయారెస్ లో జాతీయ ఫేస్ గా ప్రకాష్ రాజ్ కనిపిస్తారు అని అంటున్నారు. ఆయన్ని కేసీయార్ ఆ విధంగా సమర్థంగా వాడుకుంటారు అని కూడా అంచనా కడుతున్నారు. ప్రకాష్ రాజ్ కన్నడీగుడు. ఆయన నటుడిగా కన్నడంతో పాటు తమిళం తెలుగులో కూడా సత్తా చాటారు.దాంతో కేసీయార్ జాతీయ పార్టీ భారతీయ రాష్ట్ర సమితికి కన్నడ తమిళనాడు బాధ్యతలు ప్రకాష్ రాజ్ కి అప్పగిస్తారు అని అంటున్నారు. ఆయనకు కన్నడ రాష్ట్రంలో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయి. దాంతో పాటు తమిళనాడులో కూడా ఆయనకు పలుబడి ఉంది. అనేక భాషలు రావడం చేత ఉత్తరాదిన కూడా ఆయన సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోవచ్చు అని కేసీయార్ ఆలోచిస్తున్నారు అని అంటున్నారు.ఇక చూస్తే వచ్చే ఏడాది కర్నాటకలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. దాంతో కర్నాటక బీయారెస్ చీఫ్ గా ప్రకాష్ రాజ్ ని నియమిస్తారు అని అంటున్నారు. అలాగే కన్నడ నాట బీయారెస్ జేడీఎస్ కలసి పోటీ చేస్తాయని చెబుతున్నారు. కర్నాటకలో బీయారెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా కూడా ప్రకాష్ రాజ్ పేరు ప్రకటిస్తారు అని ఆ విధంగా ఆ రాష్ట్రంలో ఎన్నికలను ఎదుర్కొం టారని అంటున్నారు.ఇక చాలా కాలంగా కేసీయార్ తో ప్రకాష్ రాజ్ కలసి ప్రయాణం చేస్తున్నారు. ఆ మధ్య మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ థాక్రేని కలవడానికి ముంబై వెళ్ళినపుడు కేసీయార్ వెంట ప్రకాష్ రాజ్ ఉన్నారు. అదే టూర్ లో ఎన్సీపీ నేత శరద్ పవార్ ని కూడా కేసీయార్ కలుసుకున్నపుడు పక్కన ప్రకాష్ రాజ్ ఉన్నారు.దాన్ని ఆలోచించిన వారు కేసీయార్ ఆయనకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు అని భావించారు. ఇపుడు అదే నిజం అవుతోంది. అయితే ఈ మధ్య బీయారెస్ పార్టీని పెట్టబోతున్నట్లుగా కేసీయార్ ప్రకటించినపుడు అక్టోబర్ 5న దానికి శ్రీకారం చుట్టినపుడు పక్కన ప్రకాష్ రాజ్ లేకపోవడంతో ఆయన దూరమయ్యారా అని అనుకున్నారు. కానీ అది తప్పు అని ఇపుడు ప్రకాష్ రాజ్ ఆయన వెంట ఉండడంతో తెలుస్తోంది.విలక్షణ నటుడు విలన్ క్యారక్టర్ ఆర్టిస్టు అయిన ప్రకాష్ రాజ్ సౌతిండియాలో బీయారెస్ అభివృద్ధి కోసం ఏ విధంగా కృషి చేయగలరు అన్నది కూడా ఇపుడు చర్చకు వస్తోంది. ఆయన మంచి నటుడు. ఆ మధ్యన జరిగిన మా ఎన్నికల్లో ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసి ఓడారు. అయితే ఆయన రాజకీయంగా ఎంతవరకు సూట్ అవుతారు అన్నది కూడా చూడాలని అంటున్నారు. ఆయన ముక్కుసూటిగా మాట్లాడేస్తారు. రాజకీయాలలో అది కుదరదు.ఇక కన్నడ నాట చూస్తే బీజేపీ కాంగ్రెస్ బలంగా ఉన్నాయి. మూడవ పక్షంగా జేడీఎస్ ఉంది. ఆ పార్టీ తరఫున మూడు సార్లు సీఎం అయిన నేతగా కుమార స్వామి ఉన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఫుల్ మెజారిటీ వస్తుంది అని కాంగ్రెస్ ధీమాగా ఉంది. బీజేపీ కూడా తమదే విజయం అని చెబుతోంది. ఆ రెండు పార్టీల మధ్య కింగ్ మేకర్ కావాలని కుమారస్వామి పార్టీ చూస్తోంది. మొత్తం కర్నాటకలో జేడీఎస్ కొంత మేర మాత్రమే ప్రభావితం చేస్తుంది. ఆ పార్టీతో పొత్తు పెట్టుకుని బీయారెస్ అక్కడ ఏ రకంగా అద్భుతాలు సృష్టిస్తుంది అన్నది చూడాలని అంటున్నారు.

రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలం: మంత్రి రోజా

తిరుపతి డిసెంబర్ 10: మన రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ కాన్ఫరెన్స్ ద్వారా మరింతగా మెరుగైన పర్యాటక అభివృద్ధి ప్రణాళిక తయారవుతుందని ఆశిస్తున్నానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శనివారం స్థానిక గ్రాండ్ రిడ్జ్ హోటల్ సమావేశ మందిరంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేద పండితులు ఆశీర్వచించగా సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం ఎఐఎ అండ్ ఆం.ప్ర టూరిజం అథారిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా, అపెక్స్ బాడీ ఆఫ్ టౌన్ ప్లానర్స్ నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వ, ప్రైవేట్, కా ర్పొరేట్ రంగానికి చెందిన విద్యావేత్త లు, పరిశోధకులు, నిపుణులు "ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ టూరిజం ప్లానింగ్ అండ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అభి వృద్ధి" లో భాగస్వాములు అవడం సం తోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమ సెషన్లు సాయంత్రం వరకు మేఁశ్రం ప్రెసిడెంట్ ఐటిపిఐ, కొండ రమేష్ డైరెక్టర్ ఎస్ పి ఎ విజయవాడ వారిచే కొనసాగాయి. ఈ కార్యక్రమ ంలో ఐటిపిఐ సెక్రటరీ జనరల్ ప్రదీప్ కు మార్, టూరిజం డిప్యూటీ సీఈవో రాముడు, రీజినల్ డైరెక్టర్ ఏ పి టి డి సి రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి రూపెంద్ర నాథ్ రెడ్డి, టూరి జం డి వి ఎం గిరిధర్ రెడ్డి, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కంట్రీ టౌన్ ప్లానింగ్, టూరిజం శాఖలు వారి ప్రతినిధులు, తదితర ప్రముఖులు హాజరయ్యారు. సమీకృత సుస్థిర పర్యాటక ప్రణాళిక, అభివృద్ధి సౌత్ జోన్ కాన్ఫరెన్స్ లో మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్య పట్టణ ప్రణాళికలు, పట్టణ ప్రణాళిక డైరెక్టర్‌ల మధ్య ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొంటున్న ందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

'సీఎంఆర్' డెలివరీ పూర్తిచేయాలి

హైదరాబాద్, డిసెంబర్ 10:జిల్లాలో గతేడాది వానకాలం సీఎంఆర్ రైస్ డెలివరీని ఈనెల 25లోపు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లను ఆదేశించారు. 2021-22 వానకాలం కస్టమ్ మిల్లింగ్ రైస్, ఈ ఏడాది కొనుగోలు చేసిన ధాన్యం రసీదులు నమోదు, ఎఫ్‌సీఐకి రోజువారి రైస్ పంపిణీ సంబంధిత అంశాలపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర భుత్వ లక్ష్యానికి అనుగుణంగా రైస్ మిల్లర్లు వేగంగా ఎఫ్‌సీఐకి రైస్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లులు ప్రతిరోజూ 3వేల మెట్రిక్ టన్నుల రైస్ ఉత్పత్తి చేసి ఎఫ్‌సీఐకి పంపిణీ చేయాలని సూచించారు.

గత వానకాలం సీజన్‌కి సంబంధించి 80,479 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు అందించామని, సీఎంఆర్ 60,315 మెట్రిక్ టన్నుల రైస్ అందించారని, ఇంకా 20,164మెట్రిక్ ట న్నుల రైస్ డెలివరీ చేయాల్సి ఉందన్నారు. వీటిని డిసెంబర్ 25వ తేదీలోగా ఎఫ్‌సీఐకి సీఎంఆర్ పూర్తి చేయాల్సిందిగా రైస్ మిల్లర్లకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వానకాలానికి సంబంధించి 9,400మెట్రిక్ ట న్నుల రైస్‌ను అందించాలని, ఎఫ్‌సీఐ ఆదేశించిందని, అందుకు అనుగుణంగా రైస్ మి ల్లర్లు రోజూ 24గంటల మిల్లింగ్ చేసి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలన్నారు.

ఈ ఏడాది రైతుల నుంచి 49,151 మెట్రిక్ ట న్నుల ధాన్యాన్ని మిల్లర్ల ఆధీనం చేసుకున్నప్పటికీ రసీదు అందించకపోవడంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులకు రూ.10కోట్లు అందడంలో ఆలస్యమవుతుందని, అందుకుకారణమైన మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. మీరు చేసే తప్పుకు ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, మిల్లర్లు ధాన్యం రసీదును అందించాలని ఆదేశించా రు. మిల్లర్లు తమ లారీలను బియ్యం తరలించేందుకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు.

అయ్యప్ప భక్తులకు గుడ్‌న్యూస్.. రాయితీపై ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, డిసెంబర్ 10: టీఎస్ ఆర్టీసీ సంస్థ అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త వినిపించింది. డిసెంబర్, జనవరి నెలలో అయ్యప్ప స్వామి భక్తులు పవిత్ర మాల ధారణతో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి శబరిమల వెళ్లి రావడం ఆనవాయితీగా వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తులు ప్రైవేటు సంస్థల బస్సులను ఆశ్రయించి నష్టపోకుండా, రాయితీపై ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రకటించారు.

అనుభవజ్ఞులైన డ్రైవర్లతో కూడిన బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేయొచ్చని పేర్కొన్నారు. ఎలాంటి డిపాజిట్ లేకుండా 10 శాతం రాయితీపై సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇద్దరు గురుస్వాములు, ఇద్దరు వంట వారికి, 12 సంవత్సరాలు లోబడిన మణికంఠ స్వాములు, ఒక అటెండర్‌కు ఉచితంగా ప్రయాణం కల్పిస్తామన్నారు. శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసిన గురుస్వామికి కూడా ప్రయాణం ఉచితంగా ఇస్తామన్నారు.

ఈ ప్రత్యేక బస్సులను అయ్యప్ప స్వాములు కోరుకున్న ప్రదేశం నుంచి దర్శించవలసిన పుణ్యక్షేత్రాల వరకు నడుపబడును. టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు సీట్ రిజర్వేషన్ కొరకు, శబరిమల యాత్రకు కావలసిన ఆర్టీసీ బస్ అద్దె బుకింగ్‌ల కొరకు లిలిలి.బిబతీబిఇ నీనిశ్రీతినివ.తిని సంప్రదించాలని సూచించారు. సలహాలకు, సూచనలకు, ఫిర్యాదుల కొరకు మాఖీఅ కాల్ సెంటర్ 040 23450033, 69440000 సంప్రదించగలరు.

బోరుబావిలో పడిన బాలుడు మృతి

భోపాల్, డిసెంబర్ 10: మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లా మాండవి గ్రామంలో బోరుబావిలో పడిన బాలుడి కథ విషాదాంతమైంది. ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిన ఎనిమిదేండ్ల బాలుడు మృతిచెందాడు. ఈ నెల 6న తన్మయ్ సాహూ (8) అనే బాలుడు పొలంలో ఆడుకుంటూ 400 అడుగుల లోతున్న బోరుబావిలో జారిపడిన విషయం తెలిసిందే. 50 అడుగుల లోతులో చిక్కుకున్న ఆ బాలుడిని రక్షించేందుకు నాలుగురోజులపాటు అధికారులు చేసిన కృషి ఫలించలేదు.

బోరుబావిలోకి నిరంతరాయంగా ఆక్సిజన్ అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. బోరు బావికి సమాంతరంగా సొరంగం తొవ్వి బాలుడిని బయటకు తీశారు. అయితే అతడు అప్పటికే ఊపిరివదిలాడు. ఈ మేరకు అధికారులు ప్రకటించారు. నాలుగు రోజులపాటు నిర్విరామంగా ప్రయత్నించినప్పటికీ బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకురాలేకపో యామని చెప్పారు. బాలుడి మృతి పట్ల సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సంతాపం వ్యక్తంచేశారు.

నేనెప్పుడూ సీఎం రేసులో లేను, ఇకపై కూడా ఉండను: హిమాచల్ పీసీసీ చీఫ్

షిమ్లా, డిసెంబర్ 10: హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో సీఎం పదవి ఎవరిని వరించబోతున్నదనేది సర్వత్రా చర్చనీయాంశమైంది. పదవిని ఆశిస్తున్నవాళ్లు కూడా ఎక్కువ మందే ఉండటంతో.. ఎవరో ఒకరి పేరును ఖరారు చేయడం హైకమాండ్‌కు చిక్కు సమస్యగానే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో సీఎం పదవి రేసులో ఉన్నాడని ప్రచారం జరుగుతున్న హిమాచల్ పీసీసీ చీఫ్ సుఖ్విందర్ సింగ్ సుఖు తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

తానెప్పుడూ సీఎం పదవి రేసులో లేనని, నిన్న లేను.. నేడు లేను.. ఇక ముందు కూడా ఉండబోనని సుఖ్విందర్ వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తనని, తానెప్పుడూ పార్టీకి కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. తానెన్నడూ సీఎం పదవిని ఆశించలేదన్నారు. తనకు పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిందని, అంతకుముందు కూడా ఎన్నో అవకాశాలు ఇచ్చిందని, కాబట్టి పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండటం తన కర్తవ్యమని సుఖు పేర్కొన్నారు.

వచ్చే వేసవిలోనే ఏపీలో ముందస్తు ఎన్నికలు-బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు!

విజయవాడ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్లో ముందస్తు ఎన్నికలపై ప్రస్తుతం జోరుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఏపీలో ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రతిపక్షాలు టీడీపీ జనసేన బీజేపీ వామపక్షాలు భావిస్తున్నాయి. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని తమ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపుతున్నాయి.ఇప్పటికే టీడీపీ జనసేన వంటి పార్టీలు ముందస్త

గ్రూప్ 4 సర్వీస్ పోస్టులు 25 వేలకు పెంచాలి-జాతీయ బీసీ సంఘం డిమాండ్

హైదరాబాద్ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గ్రూప్-4 సర్వీస్పోస్టులను 9,160 పోస్టులనుండి 25 వేలకు, గ్రూప్-2 సర్వీస్ పోస్టులను 760 నుండి 4 వేలకు పెంచాలని జాతీయ బీసీ సంఘం డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి కె.సి.ఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డి దారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని పార్లమెంటు సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆద్వర్యం లో జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గ్రూప్-4 సర్వీస్ కింద జిల్లాస్థాయి పోస్టులు ఎన్ని వస్తాయా కరెక్టుగా లెక్కలు తేల్చాలని సూచించారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కేవలం సచివాలయం - డైరెక్టరేటులలో మాత్రమే గత 25 సం.రాలు గా భర్తీ చేస్తున్నారు. కానీ 25 సంవత్సరాలుగా జిల్లా, మండల స్థాయి ఆఫీసులలో భర్తీ చేయడం లేదన్నారు. అందుకే జిల్లా మండల స్థాయిలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ స్థాయి పోస్టులు లెక్కిస్తే 25 వేలకు పైగా వస్తాయన్నారు. గ్రూప్-ఎఎ సర్వీస్ క్లరికల్ స్థాయి పోస్టులు ప్రభుత్వ యంత్రాంగం నిర్వహణలో చాల కీలకమైనవి. వీటిని పూర్తి స్థాయి లో భర్తీ చేయాలని కోరారు.

భారత్-పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సంబంధాలు ఉండవు..!

హైదరాబాద్, డిసెంబర్ 10: వచ్చే ఏడాది పాక్‌లో జరగబోయే ఆసియా కప్ 2023పై సందిగ్ధత నెలకొంది. టోర్నీని పాక్‌లోనే నిర్వహిస్తామని పీసీబీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్) ప్రెసిడెంట్ రమిజ్ రాజా చెబుతుండగా.. పాక్‌లో అడుగుపెట్టేది లేదని బీసీసీఐ సెక్రటరీ జైషా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించే వరకూ భారత్-పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సంబంధాలు ఉండవని స్పష్టం చేశారు.

'టోర్నమెంట్లు వస్తూనే ఉంటాయి. అయితే ప్రభుత్వ విధానాలు, క్రికెట్‌పై మా వైఖరేంటో మీకు తెలుసు. ఉగ్రవాదాన్ని ఓ దేశం ప్రోత్సహిస్తుంటే దాన్ని మనం అంగీకరించకూడదు. మేం దీనిపై చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇది ఇలాగే కొనసాగే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం. ఇదో క్లిష్టమైన సమస్య' అంటూ చెప్పుకొచ్చారు.

టీఎంసీ నేత సాకేత్ గోఖలేపై.. మేఘాలయ ప్రభుత్వం పరువు నష్టం దావా

షిల్లాంగ్, డిసెంబర్ 10: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేత సాకేత్ గోఖలేపై మేఘాలయ ప్రభుత్వం పరువు నష్టం దావా వేసింది. ఆయన ఇటీవల చేసిన అవినీతి ఆరోపణలపై ఈ మేరకు చర్యలు చేపట్టింది. టీఎంసీ జాతీయ అధికార ప్రతినిధి అయిన సాకేత్ గోఖలే, ఈ నెల 4న మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా, ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేశారు. మేఘాలయ ఎకో టూరిజం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో రూ.632 కోట్ల అవకతవకలు జరిగాయని విమర్శించారు. సీఎం కాన్రాడ్ సంగ్మా అత్యున్నత సహాయకుడు, ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ నేతృత్వంలోని మేఘాలయన్ ఏజ్ కంపెనీ ద్వారా ఈ అక్రమాలు జరిగాయని ఒక ప్రకటనలో ఆయన ఆరోపించారు.

కాగా, టీఎంసీ నేత సాకేత్ గోఖలే ఆరోపణలపై మేఘాలయ ప్రభుత్వం వెంటనే స్పందించింది. ఆయన సైకో మాదిరిగా మారారని డిప్యూటీ సీఎం ప్రిస్టోన్ టిన్సాంగ్ విమర్శించారు. తమ ప్రభుత్వ ప్రతిష్టను చెడగొట్టడమే టీఎంసీ నేత ఉద్దేశమని ఆరోపించారు. ఆయనపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో మేఘాలయ ప్రభుత్వానికి చెందిన మేఘాలయన్ ఏజ్ లిమిటెడ్ సంస్థ లీగల్ చర్యలు చేపట్టింది. టీఎంసీ నేత సాకేత్ గోఖలేపై పరువు నష్టం దావా వేసింది. సీఎం సంగ్మాతోపాటు ప్రభుత్వంపై తప్పుడు, పరువు నష్టం కలిగించేలా మీడియాకు స్టేట్‌మెంట్లు ఇచ్చిన ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేసింది.

జియో సైంటిస్టుల 46వ ఓరియంటేషన్ కోర్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:ఈ రోజు శుక్రవారం 09-12-2022 జి.యస్.ఐ శిక్షణా సంస్థ, బండ్లగూడ (నాగోల్) కార్యాలయం, ఓ.నా. కృష్ణన్ ఆడిటోరియంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ చేయబడిన 46వ బ్యాచ్ జియో సైంటిస్టుల కోసం ఓరియంటేషన్ కోర్సు ముగింపు కార్యక్రమము నిర్వహించారు. 46వ బ్యాచ్ కు చెందినా మొత్తం 64 మంది జియో సైంటిస్టులు ప్రొఫెషనల్ జియాలజిస్టులుగా మారడానికి దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలలో సుమారు 11 నెలల సుదీర్ఘ కాలం పాటు శిక్షణా సంస్థ ద్వారా విస్తృతంగా శిక్షణ పొందారు. డాక్టర్ ఎస్. రాజు, డైరెక్టర్ జనరల్ జీఎస్ఐ అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, సదరన్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్ మరియు డైరెక్టర్లు, శిక్షణా సంస్థల డైరెక్టర్లు మరియు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

కోర్సు యొక్క ముగింపు సెషన్ శ్రీ శ్యామ ప్రసాద్ భూటియా, డైరెక్టర్ హైదరాబాద్ ద్వారా కోర్సు వివరాలు అందించారు

శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-ఎ, మాటాడుతూ 11 నెలల పాటు సాగిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అధికారులందరినీ అభినందించారు. క్రమశిక్షణ, అలంకారం మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు మరియు కెరీర్ అభివృద్ధిలో దాని ప్రాముఖ్యతను చర్చించారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు శిక్షణ సమయంలో వారు నేర్చుకున్న సాంకేతికతలను ఉపయోగించాలని జియాలజిస్టులకు సూచించారు.

డా. రాజు, డైరెక్టర్ జనరల్, తన ప్రసంగంలో జి.యస్.ఐ అత్యుత్తమ జియోసైన్స్ ఆర్గనైజేషన్ అని, వివిధ జియోసైన్స్ డొమైన్లలో అద్భుతమైన అధికారుల బృందం ఉందని పేర్కొన్నారు. ఆత్మగౌరవాన్ని, సంపూర్ణ వృత్తి నైపుణ్యాన్ని కాపాడుకోవాలని, దేశాభివృద్ధికి దోహదపడే ఖనిజ నిక్షేపాల అన్వేషణకు తమ వంతు కృషి చేయాలని ఆయన

అధికారులకు సూచించారు. ఈ భౌగోళిక శాస్త్రవేత్తలు సంస్థ యొక్క భవిష్యత్తు అని డాక్టర్ రా. రాజు వ్యక్తం చేశారు..

కేంద్రానిది సవతి తల్లి ప్రేమ.. గుత్తా సుఖేందర్ రెడ్డి ఫైర్

నల్లగొండ, డిసెంబర్ 10: తెలంగాణ మీద కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండిపడ్డారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి చిట్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని అభివృద్ధి కార్యక్రమాలను మన ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక, అక్కసుతో కొన్ని పార్టీలు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఎవరో,అభివృద్ధి ప్రదాతలు ఎవరో తెలంగాణ ప్రజలు గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

రాజ్యాధికార సమితి జెండా,ఎజెండా ఆవిష్కరణ

-దాసు సురేశ్ - కన్వీనర్ బీసీ రాజ్యాధికార సమితి

-బలమైన బీసీ ప్రాతినిధ్య స్థానాలను కైవసం చేసుకుంటాం.. నారగోని

హైదరాబాద్ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); దేశంలో 75 ఏళ్లుగా , రాష్ట్రంలో అధికారానికి దూరంగా ఉంచబడుతున్న వర్గాలను అధికారానికి చేరువ చేయడానికి అవసరమైన అంశాలతో కూడినకరపత్రం,జండా,ఎజెండాలను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ బీసీ ముఖ్య నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక వర్గాల నాయకులు, ఉద్యోగులు , న్యాయవాదులు , విద్యార్థులు హాజరయ్యారు..ఈ సందర్భంగా కన్వీనర్ దాసు సురేశ్ మాట్లాడుతూ బీసీలకు ఆత్మగౌరవ భవనాలతో బాటు ప్రగతి భవన్ కూడా కావాలన్నారు.. గడచిన 8 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో బీసీలు మునుపెన్నడూ లేనంతగా నష్టపోయారన్నారు..70 ఏళ్లయినా బీసీ లు నేటికి తెలుగు రాష్ట్రాల్లో ముఖ్య మంత్రి కాలేకపోయారంటే బీసీ లపై వివక్ష ఏ మేరకు కొనసాగుతుందో ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు.. బీసీ లు రాజ్యమేలితేనే పేదల బతుకులు మారి దేశం బాగు పడుతుందన్నారు ..గత 8 ఏళ్లలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కేసిఆర్ తాకట్టు పెట్టాడని ఆరోపించారు.. తెలంగాణ ముసుగులో దొరల శకం --బీ ఆర్ ఎస్ పార్టీ ఏర్పాటుతో ముగిసిందన్నారు ..కేవలం రాజకీయ అవకాశాల కోసం సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని మండి పడ్డారు ..తెలంగాణా ప్రజలను సిగ్గుతో తలదించుకునే స్థాయికి దిగజార్చి వారి ఆత్మాభిమానాన్ని కేసీఆర్ దెబ్బ తీశాడన్నారు. ఆనాడే కేసీఆర్ కుట్రలను ముందే గమనించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యం నుండి కేసీఆర్ ను తన్ని తరిమేశాడన్నారు.. అన్నదమ్ములులాగా కలిసి విడిపోదామని ఆంధ్ర, తెలంగాణ నాయకులకు బాపూజీ పిలుపునిస్తే అలా జరగనివ్వకుండా అడ్డుపడ్డది కేసీఆర్ అన్నారు..అప్పటికే ఎంపీ లగడపాటి ఒప్పుకున్నా తనకు రాజకీయంగా లాభించదని అట్టి సమావేశానికి విజయ శాంతి, కేసీఆర్ హాజరు కాలేదన్నారు (విజయ శాంతి ని హాజరు కాకుండా కేసీఆర్ ఆపాడు) .సమస్య పరిష్కృతమవుతుందని తెలిసినా ఈ సమస్యనే అవకాశంగా వాడుకొని అధికారంలోకి రావాలనే ధూర్త ఆలోచనతో కేసీఆర్ హింసావాదాన్ని ఎంచుకొని 1200 మంది అమాయకులను తన రాజకీయ స్వార్థం కోసం బలి చేసాడన్నారు ..ప్రతి సందర్భంలో తెలంగాణా యువకులను రెచ్చగొట్టాడు కానీ శాంతి యుతంగా సమస్యను పరిష్కరించే మార్గాలను అన్వేషించలేదని ఆరోపించారు.. కారణం .. అధికార దాహం.. అన్నారు ..తెలంగాణ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ స్థాయిలోఉన్న ప్రజలకు తెలియజేయడానికి, బీసీ ఓట్లపై ప్రభుత్వాలకు, అన్ని రాజకీయ పార్టీలకు అనివార్యతను ఏర్పాటు చేయడానికి కరపత్రాలు జెండా ఎజెండాతో తాము సిద్ధంగా ఉన్నామని , అందుకు అన్ని కుల సంఘాలను , సహకార సంఘాలను , విద్యార్థి నాయకులు , కార్మిక కర్షక మహిళా బీసీ ఉద్యోగులు ,జర్నలిస్టు నాయకులు, సబ్బండ వర్గాలను మమేకం చేసి బీసీ ల సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు నమ్మకాలను ద్విగుణీకృతం చేస్తూ అధికారానికి చేరువ అవుతామన్నారు..అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీసీ ప్రాతినిధ్యం బలంగా ఉన్న స్థానాలను రాజకీయంగా చైతన్యవంతం చేయడానికి, తద్వారా కైవసం చేసుకోవడానికి తాము ప్రజా క్షేత్రం లోకి అడుగు పెట్టనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధి కార సమితి వ్యవస్థాపక సభ్యులు వీ జీ ఆర్ నారగోని, దొంత ఆనందం, బోనం ఊర్మిళ కోర్ కమిటీ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్డే, బొమ్మ నరేందర్, లింగాల హరీష్ గౌడ్, తలకొక్కుల శ్రీశైలం, ఉద్యోగుల కమిటీ సీనియర్ నాయకులు కొండా యాదగిరి ,న్యాయవాదుల కమిటీ సభ్యులు వంశీ కృష్ణ ,,మహిళా కమిటీ సభ్యులు మట్ట జయంతి గౌడ్, రమాదేవి, సిటీ కమిటీ సభ్యులు మంద వెంకటస్వామి, శ్రీనివాస రాజ్ తదితరులు పాల్గొన్నారు

భారతదేశ యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి , శిక్షణ కోసం అవసరాల ఆధారిత స్కిల్ మ్యాపింగ్ కు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ పిలుపు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:ఆర్ ఎస్ ఇ టిఐ ల ద్వారా 44 లక్షల మంది యువత శిక్షణ పొందగా వీరిలో దాదాపు 31 లక్షల మంది అభ్యర్థులు ఇప్పటివరకు స్థిరపడ్డారని, శిక్షణ పొందిన 44 లక్షల మంది యువతలో 29 లక్షల మంది మహిళా అభ్యర్థులు (సుమారు 66%) ఉన్నారని కేంద్ర . మంత్రి గిరిరాజ్ సింగ్ చెప్పారు.

శిక్షణ పొందిన 14.28 లక్షల మంది అభ్యర్థులు ఆర్ ఎస్ ఇ టిఐ ల తరపున బ్యాంకులు , ఆర్థిక సంస్థల నుంచి రూ.7200 కోట్ల క్యుములేటివ్ క్రెడిట్ పొందారు.

భారతదేశ యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి శిక్షణ కోసం అవసరాల ఆధారిత స్కిల్ మ్యాపింగ్ అవసరమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ అన్నారు. ఉద్యోగ శిక్షణలో నాణ్యత ముఖ్యమని పేర్కొన్న మంత్రి, దేశంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఎలక్ట్రానిక్, విద్య , శిక్షణ, ఐటీ అండ్ బిపిఓ , పర్యాటకం , ఆతిథ్య రంగాలతో సాంప్రదాయ ట్రేడ్ లను ఎలా ఉత్తమంగా అనుసంధానించవచ్చో మార్గాలను అన్వేషించాలని మంత్రి కోరారు.

బెంగళూరులోని కుంబలగోడులో నేషనల్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (రుడ్సెట్) నూతన క్యాంపస్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై, కేంద్ర గ్రామీణాభివృద్ధి, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ,ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, కేంద్ర గ్రామీణాభివృద్ధి, ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే,కర్ణాటక రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత , జీవనోపాధి మంత్రి డాక్టర్ సిఎన్ అశ్వథ్ నారాయణ్, కర్ణాటక సహకార శాఖ మంత్రి శ్రీ ఎస్ టి సోమశేఖర, ఎంపి , ఎన్ఎఆర్ అధ్యక్షుడు డాక్టర్ వీరేంద్ర హెగ్గడే ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలు - ఆర్ఎస్ఇటిఐలు భారతదేశాన్ని ప్రధాన మానవ వనరుల కేంద్రంగా నిర్మించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ఆర్ఎస్ఇటిఐలు 44 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చాయని, వారిలో దాదాపు 31 లక్షల మంది అభ్యర్థులు స్థిరపడ్డారని శ్రీ గిరిరాజ్ సింగ్ అన్నారు

శిక్షణ పొందిన మొత్తం అభ్యర్థుల్లో 29 లక్షల మంది (66 శాతానికి పైగా)మహిళా అభ్యర్థులు ఉన్నారని, ఇది ఆర్ఎస్ఇటిఐలు "మహిళా సాధికారతకు" చాలా ప్రాముఖ్యత ఇస్తున్నాయని రుజువు చేస్తుందని మంత్రి తెలియజేశారు.

రాబోయే 20 ఏళ్లలో భారత శ్రామిక శక్తి 32 శాతం పెరుగుతుందని, మొత్తం ప్రపంచ మానవశక్తి నాలుగు శాతం తగ్గుతుందని ఐక్యరాజ్యసమితి నివేదికను డాక్టర్ గిరిరాజ్ సింగ్ ఉదహరించారు.

శిక్షణ పొందిన అభ్యర్థులకు వారి విజయవంతమైన సెటిల్మెంట్ కోసం అవసరమైన రుణాలను అందుబాటులో ఉంచడానికి ఆర్ఎస్ఇటిఐలు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నాయని ఆయన అన్నారు. శిక్షణ పొందిన 14.28 లక్షల మంది అభ్యర్థులకు లో లింక్ చేసిన క్రెడిట్ , క్యుములేటివ్ క్రెడిట్ పంపిణీ రూ.7200 కోట్లు. ఆర్ఎస్ ఈటీఐ శిక్షణ పొందిన అభ్యర్థుల క్రెడిట్ లింకేజీ సగటు స్థాయి 51 శాతంగా ఉందని మంత్రి తెలిపారు.

బెంగళూరులోని ఎన్ఎఆర్ కొత్త క్యాంపస్ ప్రాజెక్ట్ కోసం రూ .25 కోట్లు ఆమోదించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం 3.5 ఎకరాల భూమిని కేటాయించింది

ప్ర స్తుతం 27 రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాల లోని 572 జిల్లాల్లో 590 ఆర్ ఎస్ ఈటీఐలు పని చేస్తున్నాయి.వీటిలో కర్ణాటకలో 33 ఆర్ఎస్ఇటిఐలు ఇప్పటివరకు 3.49 లక్షల మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చాయి. ఆర్ఎస్ఇటిఐలను ప్రభుత్వ, ప్రైవేట్, సహకార, గ్రామీణ బ్యాంకులతో సహా 24 బ్యాంకులు స్పాన్సర్ చేస్తాయి.

1982 లో కెనరా బ్యాంక్, పూర్వపు సిండికేట్ బ్యాంక్, ధర్మస్థల లోని ఎస్ డి ఎం ఇ ట్రస్ట్, డాక్టర్ డి.వీరేంద్ర హెగ్గాడే, ధర్మాధికారి, శ్రీ క్షేత్ర ధర్మస్థల ఆధ్వర్యంలో.దేశంలోని గ్రామీణ యువతలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (రుడ్సెట్) ప్రత్యేక భావనకు మార్గదర్శకంగా నిలిచాయి.అప్పటి నుండి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా రుడ్సేటి నమూనాను ప్రతిబింబిస్తున్నందున బ్యాంకులు తమ లీడ్ డిస్ట్రిక్ట్ లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను (ఆర్ ఎస్ ఇటిఐ) ఏర్పాటు చేయాలని సూచించింది.

బీన్స్‌తో ఆరోగ్య ప్రయోజనాలెన్నో..!

హైదరాబాద్, డిసెంబర్ 10: బీన్స్ పప్పుధాన్యాల కూరగాయల క్యాటగిరి కిందికి వస్తుంది. బీన్స్‌లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. కాపర్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, ప్రొటీన్, క్యాల్షియం వంటి పోషకాలు వీటిలో ఉంటాయి. అందుకని ఇవి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఈ గింజలను తింటే గొంతు, కడుపు నొప్పి, వాపు తగ్గుతాయి.

చలికాలంలో వీటిరి తినడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరాన్ని వేడి చేస్తుంది. వివిధ అధ్యయనాల ప్రకారం, బీన్స్‌లో ఉండే మెగ్నీషియం గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బీన్స్ తినడం వల్ల ఎనర్జీ లెవెల్ మెరుగ్గా ఉంటాయి. అలాగే, ఐరన్ లోపం ఏర్పడకుండా కాపాడుతుంది.

బీన్స్‌లో విటమిన్ బీ6, థయామిన్, పాంతోథేనిక్ యాసిడ్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి సంబంధించిన వివిధ అవసరాలను తీరుస్తాయి. ఇది కాకుండా, రక్తాన్ని శుభ్రపరచడంలో ముఖ్య పాత్ర పోషించే మూలకాలను కలిగి ఉంటాయి. రక్తాన్ని శుభ్రంగా ఉంచుకోవడం వల్ల చర్మ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతాయి. మహిళలు ఈ బీన్స్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. సలహా ఇస్తారు. ముఖ్యంగా పీరియడ్స్ సక్రమంగా రాలేదని ఫిర్యాదుచేసే మహిళలకు ఇవి మంచి ఔషధంగా పనిచేస్తాయి.

ప్రయోజనాలివీ..

ఊబకాయం : వింటర్ సీజన్‌లో బరువు తగ్గాలంటే బీన్స్‌ని డైట్‌లో చేర్చుకోవాలి. బీన్స్‌లో ఫైబర్, మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. బీన్స్ తీసుకోవడం ద్వారా శరీరం బరువు సులభంగా అదుపులో ఉంటుంది.

వాపు : చలికాలంలో శరీరంలో వాపు ఉంటే వాచిన ప్రదేశంలో గ్రౌండ్ ఫావా గింజలను పూయడం వల్ల త్వరగా ఉపశమనం పొందవచ్చు. ఫావా బీన్స్ మంటను తగ్గించడంలో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి : అనేక రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలు ఈ బీన్స్‌లో కనిపిస్తాయి. మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. చర్మం ఆరోగ్యానికి కూడా గొప్పగా సహకరిస్తుంది. సాధారణ జ్వరాన్ని నయం చేయడంలో బీన్ ఆకుల రసాన్ని తాగడం ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వీటి ద్వారా మనకు ఎటువంటి హాని జరగదు.

'ధరణి'తో భూమి హక్కులు పదిలం

హైదరాబాద్, డిసెంబర్ 10:అవినీతి ప్రక్షాళనలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని మాజీ ఆర్టీఐ చీఫ్ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వేదికగా అవగాహన వాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, మాజీ చీఫ్ సెక్రటరీ, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒకప్పుడు రెవెన్యూ, మున్సిపాలిటీల్లో అవినీతి అధికంగా జరిగేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అవినీతి ప్రక్షాళనకు విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నదన్నారు. ధరణి పోర్టల్ ఒక గొప్ప మార్పు అని, తద్వారా నూతన అధ్యాయానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ పోర్టల్ ద్వారా ఒకరి ఆస్తికి ఇంకొకరికి పోకుండా పదిలంగా ఆన్‌లైన్‌లో చూసుకునే వీలు కల్పించారన్నారు. లంచం ఇవ్వడం ,తీసుకోవడం రెండు నేరమేనని, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ అవినీతికి వ్యతిరేకంగా కొన్ని సంవత్సరాలుగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నదని గుర్తు చేశారు. అదే తరుణంలో నీతిపంతులైన అధికారులను సమాజానికి పరిచయం చేస్తూ వారి ఆదర్శాలతో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వ్యవస్థాపకుడు రాజేంద్ర పల్నాటి, మీడియా ఇన్‌చార్జి జయరాం, కానుగంటి రాజు, కొన్నె దేవేందర్, కోమటి రమేశ్‌బాబు, వరికుప్పల గంగాధర్ కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ హరిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ గాయని సులోచనా చవాన్ కన్నుమూత

ముంబై, డిసెంబర్ 10:మహారాష్ట్రకు చెందిన ప్రముఖ లావాణీ గాయని, పద్మశ్రీ అవార్డు గ్రహీత సులోచనా చవాన్ (92) ఇక లేరు. వృద్ధాప్య సంబంధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆమె.. ఇవాళ దక్షిణ ముంబైలోని తన నివాసంలో కన్నుమూశారు. సులోచన చవాన్ కుటుంబసభ్యులు ఈ విషయాన్ని వెల్లడించారు.

సులోచనా చవాన్ మరణవార్త తెలియగానే మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిందే, గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ తీవ్రగ్రాంతి వ్యక్తంచేశారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. సులోచన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రతిపక్ష నేత అజిత్ పవార్ కూడా సింగర్ సులోచనా చవాన్‌కు నివాళులు అర్పించారు.



ఆహ్వానం
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయగానసభ

ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు
శ్రీ దాస్యం సేనాధిపతి గారు
రచించిన
ఇప్పుడిప్పుడే...
కవితా సంపుటి ఆవిష్కరణ
ఆదివారం 18-12-2022, ఉ॥ 10 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక
శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.స.(ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
అధ్యక్షులు : శ్రీ బైస దేవదాస్, సంపాదకులు నేటినిజం

ప్రతిమ ఫౌండేషన్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం

- ప్రారంభించిన డాక్టర్ చెన్నమనేని వికాస్- డాక్టర్ దీప.

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ప్రతిమ ఫౌండేషన్ సహకారం తో కరీంనగర్ నగునూర్ ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థఆధ్వర్యంలో శనివారం చందుర్తి మండలంలోని జోగాపుర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ చెన్నమనేని వికాస్ - డాక్టర్ దీప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"డాక్టర్ దావకాన మీ దర్వాజా దగ్గరకి వచ్చి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి అలవాట్ల, మంచి ఆలోచనలు, మంచి ఆహారం, ఈ మూడు చాలా ముఖ్యం అన్నారు. పల్లెలలో చాల మంది మద్యపానం ,దుమపానం, అంబారీ వంటి చెడు అలవాట్ల వల్ల క్యాన్సర్ భారిన పడుతున్నరన్నారు. పల్లెలలో చాలా మంది ఇలాంటి వ్యాధులకి ఎక్కువ గురవుతున్నారు. కావున ముందస్తుగా క్యాన్సర్ని గుర్తించి చికిత్స అందిచాల న్నారు.అందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమౌతుందని, కరోనా వంటి విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.దేశానికి అన్నం పెట్టిన రైతన్నలకు అండగా ప్రతిమ ఫౌండేషన్ నిలుస్తుందని, ఇది వరకే చందుర్తి మండల కేంద్రానికి ఉచిత అంబులెన్స్ ఇవ్వడం జరిగింది అన్నారు. ఇదే కాకుండా మహిళ సాదికారత కొరకై ప్రతిమ ఫౌండేషన్ పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వార కుట్టు మిషన్లు, స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. యువత కోసం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా నైపణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించడం జరిగింది అన్నారు.

ఈ క్యాంపు లో 683 మంది ఓపి చూడగా సాధారణ జబ్బులు, రక్త పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష (మమ్మోగ్రాఫి) , గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, ఎక్సరే పరీక్షలు ఉచితంగా నిర్వహించి 483 మందికి పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించడం జరిగింది. తదుపరి వైద్య పరీక్షల కోసం 56 మందిని ప్రతిమ ఆసుపత్రి కీ రిఫర్ చేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం డాక్టర్ చెన్నమనేని వికాస్ - డాక్టర్ దీప జోగాపుర్ గ్రామంలోని మహిళలకు, యువతులకు ఉచిత సానిటరీ పాడ్స్ మూడు నెలలకు సరిపడ అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పర్శరాములు , జెడ్ పి టి సి నాగం కుమార్, ఎం పి టి సి గణేష్, ఉప సర్పంచ్ మల్లేశం, వార్డ్ సభ్యులు ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు , మహిళలు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జియో సైంటిస్టుల 46వ ఓరియంటేషన్ కోర్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:ఈ రోజు శుక్రవారం 09-12-2022 జి.యస్.ఐ శిక్షణా సంస్థ, బండ్లగూడ (నాగోల్) కార్యాలయం, ఓ.నా. కృష్ణన్ ఆడిటోరియంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ చేయబడిన 46వ బ్యాచ్ జియో సైంటిస్టుల కోసం ఓరియంటేషన్ కోర్సు ముగింపు కార్యక్రమము నిర్వహించారు. 46వ బ్యాచ్ కు చెందినా మొత్తం 64 మంది జియో సైంటిస్టులు ప్రొఫెషనల్ జియాలజిస్టులుగా మారడానికి దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలలో సుమారు 11 నెలల సుదీర్ఘ కాలం పాటు శిక్షణా సంస్థ ద్వారా విస్తృతంగా శిక్షణ పొందారు. డాక్టర్ ఎస్. రాజు, డైరెక్టర్ జనరల్ జీఎస్ఐ అధ్యక్షతన ముగింపు సభ జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, సదరన్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్ మరియు డైరెక్టర్లు, శిక్షణా సంస్థల డైరెక్టర్లు మరియు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

కోర్సు యొక్క ముగింపు సెషన్ శ్రీ శ్యామ ప్రసాద్ భూటియా, డైరెక్టర్ హైదరాబాద్ ద్వారా కోర్సు వివరాలు అందించారు

శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-ఎ, మాటాడుతూ 11 నెలల పాటు సాగిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అధికారులందరినీ అభినందించారు. క్రమశిక్షణ, అలంకారం మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు మరియు కెరీర్ అభివృద్ధిలో దాని ప్రాముఖ్యతను చర్చించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు శిక్షణ సమయంలో వారు నేర్చుకున్న సాంకేతికతలను ఉపయోగించాలని జియాలజిస్టులకు సూచించారు.

శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ తిప్పాపూర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం ఆరట్టు మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కొడుముంజసర్పంచ్ కదిర రాజు, ప్రధాన కార్యదర్శి కనకరపు రాకేష్ అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలందరూ చల్లగా ఉండాలని శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం కొండ దేవయ్య ఉన్నారు.

నిరంతర ప్రయత్నంతో ఆశావహ దృక్పథంతో ముందుకు వెళ్ళండి.

-జె జె ఎస్ జగిత్యాల జిల్లా కమిటీ

కరీంనగర్, డిసెంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): , 'జననీ జన్మభూమి' 'స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ' (జెజెఎస్) జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జాగృతి విద్యా విహార్ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల ఆత్మహత్యలు నేరాల నిర్మూలన, టైం మేనేజ్మెంట్ , స్టడీ స్కిల్స్పలు అంశాలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా వక్తలు కొలగాని నరేశ్, వావిలాల పవన్ లు మాట్లాడుతూ... విద్యార్థులు నిరంతరం కష్టపడి తల్లిదండ్రులకు దేశానికి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జె జె ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేశ్, జిల్లా సహాయ కార్యదర్శి డా. శ్రీపాద నాగేంద్ర శర్మ, టేకుమల్ల విజయ్ మరియు జాగృతి విద్యా విహార్ యాజమాన్యం జంగిలి రాజిరెడ్డి మాజీ ఎంపిపికరస్పాండెంట్ శశిధర్ , ప్రిన్సిపాల్ జంగిలి తిరుపతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజలు దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కృషి చేయాలి- ఆది శ్రీనివాస్

-సెస్ ఎన్నికలపై సమీక్షా సమావేశం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలు దృష్టికి తీసుకువెళ్లి సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం వేములవాడ అర్బన్, రూరల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆది శీనన్న నివాసంలో వేములవాడ అర్బన్, రూరల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు సెస్ ఎన్నికల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి వేములవాడ రూరల్ నుండి సంఘ స్వామి యాదవ్, రంగు వెంకటేష్ గౌడ్, వకలాభరణం శ్రీనివాస్, వంగ మల్లేశం, పేర్లను పరిశీలనకు వచ్చినాయి వేములవాడ అర్బన్ నుండి పిల్లి కనకయ్య పేరు పరిశీలన వచ్చినయ్ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ×కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తీవ్రంగా ఇబ్బంది చేశారని అది ప్రజల దృష్టికి తీసుకెళ్లిలని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు విషయంలో, బస్సు చార్జీల పెంపు సామాన్య ప్రజల పైన పెను భారం మోపిందని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వారు అన్నారు కేంద్ర ప్రభుత్వం పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ వంట నూనె పేద మధ్యతరగతి కుటుంబాలపై పెనుబారం మోపిందని కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లి, ముంపు గ్రామాల సమస్యలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లాలని డబుల్ బెడ్ సమస్యలు ప్రతి ఒక్కటి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి నీ సెస్ ఎన్నికల్లో మన గెలుపుకు ఎంతగానో తోడ్పాటు జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రూలర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, వకలావరణం శ్రీనివాస్, ఎంపీటీసీలు రంగు వెంకటేష్ గౌడ్, చేన్నడి శ్యామల గోవర్ధన్ రెడ్డి, బొడ్డు శంకరవ్వ రాములు, సర్పంచులు సోయినేని కరుణాకర్, కదిరే రాజ్ కుమార్, పండుగ ప్రదీప్, వేములవాడ అర్బన్, రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీలో సోలార్ విద్యుత్ ప్లాంట్!

హైదరాబాద్, డిసెంబర్ 10: నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీలో విద్యుత్ ఖర్చులను తగ్గించాలని, కాలుష్య నివారణకు కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు.

ఈ నేపథ్యంలో టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీశ్ రెడ్డితో కలిసి ఫుడ్స్ ఫ్యాక్టరీని రాజీవ్ సాగర్ సందర్శించారు.

ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లులు పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడున్న ప్లాంట్‌కు అదనంగా మరో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే విద్యుత్ ఖర్చులు దాదాపు 50 శాతం తగ్గుతాయన్నారు. ఆ డబ్బులను సంస్థ అభివృద్ధి కొరకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు.

సౌర విద్యుత్ వల్ల మనకు కావాల్సిన విద్యుత్‌ను మనమే తయారు చేసుకోవడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కొంత మేర తగ్గించవచ్చని వివరించారు.

ఇందుకోసం టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డితో కలిసి ఫ్యాక్టరీని సందర్శించినట్లు తెలిపారు.

సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది.

టీఎస్ రెడ్కో ఏ విధంగా సాయం చేస్తుందో అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ జీఎం విజయలక్ష్మి, హెచ్ఆర్ మేనేజర్ కృష్ణవేణి, వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, ప్రాసెస్ మేనేజర్ ఏలమంద, పర్చేస్ మేనేజర్ వెంకటయ్య, డిప్యూటీ మేనేజర్లు కోటేశ్వరావు, బాబుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పాక్‌లో జరగబోయే ఆసియా కప్ 2023పై సందిగ్ధత

సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించే వరకూ భారత్-పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సంబంధాలు బంద్

న్యూ డిల్లీ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వచ్చే ఏడాది పాక్‌లో జరగబోయే ఆసియా కప్ 2023పై సందిగ్ధత నెలకొంది. టోర్నీని పాక్‌లోనే నిర్వహిస్తామని పీసీబీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్) ప్రెసిడెంట్ రామిజ్ రాజా చెబుతుండగా.. పాక్‌లో అడుగుపెట్టేది లేదని బీసీసీఐ సెక్రటరీ జైషా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించే వరకూ భారత్-పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సంబంధాలు ఉండవని స్పష్టం చేశారు. 'టోర్నమెంట్లు వస్తూనే ఉంటాయి. అయితే ప్రభుత్వ విధానాలు, క్రికెట్‌పై మా వైఖరేంటో మీకు తెలుసు. ఉగ్రవాదాన్ని ఓ దేశం ప్రోత్సహిస్తుంటే దాన్ని మనం అంగీకరించకూడదు. మేం దీనిపై చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇది ఇలాగే కొనసాగే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం. ఇదో క్లిష్టమైన సమస్య' అంటూ చెప్పుకొచ్చారు.

భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలిగా పీటీ ఉష ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 10:న్యూ డిల్లీ డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతదేశపు దిగ్గజ అథ్లెట్, పరుగుల రాణి పీటీ ఉష భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి మహిళగా పీటీ ఉష గుర్తింపు పొందారు. అంతేకాకుండా మహారాజా యాదవీంద్ర సింగ్ (1934, క్రికెట్) తర్వాత ఈ బాధ్యతలు స్వీకరించిన తొలి స్పోర్ట్స్ పర్సన్‌గా కూడా ఆమె ఘనత దక్కించుకున్నారు.ఈ ఎన్నికల్లో ఉషకు పోటీగా వేరెవరూ నామినేషన్‌లు దాఖలు చేయకపోవడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రస్తుతం అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జూనియర్ సెలెక్షన్ కమిటీకి పీటీ ఉష ఛైర్ పర్సన్‌గా ఉన్నారు.కాగా, 1984 ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్‌లో సెకనులో వందో వంతులో పతకం చేజార్చుకుని నాలుగో స్థానంలో నిలిచిన ఉష.. 1982, 1994 ఆసియా క్రీడల్లో 100, 200 మీటర్ల పరుగులో రెండేసి పసిడి పతకాలతో ఉష మెరిసింది. ఒక్క ఆసియా క్రీడల్లోనే ఆమె 14 స్వర్ణాలతోపాటు 23 పతకాలు గెలుచుకుంది.

ఫ్రెడెరిక్యూ వాన్ బార్లే లనెక్స్ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ కొత్త సభ్యురాలిగా నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 10:ఫ్రెడెరిక్యూ వాన్ బార్లే కొలోన్ ఆధారిత స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లనెక్స్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌కి మారుతున్నారు. సూపర్‌వైజరీ బోర్డు 51 ఏళ్ల వ్యక్తిని లేబర్ డైరెక్టర్‌గా నియమించింది. ఆమె మేనేజ్‌మెంట్ బోర్డ్ మెంబర్ అన్నో బోర్కోవ్స్కీ నుండి ఈ ఫంక్షన్‌ను స్వీకరించారు. వాన్ బార్లే ప్రస్తుతం ఫ్రెడెరిక్యూ వాన్ బార్లే 2000లో డచ్ కంపెనీ రాయల్ డి ఎస్ ఏం లో రసాయన పరిశ్రమలో వృత్తిని ప్రారంభించింది,

బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదివి, ఎం బి ఎం సంపాదించి, ఫ్రెంచ్ బిజినెస్ స్కూల్ ఈ స్సీడ్ నుండి పట్టభద్రుడయ్యాడు.

రాయల్ డి ఎస్ ఏం ఆమె వివిధ నిర్వహణ స్థానాలను నిర్వహించారు. 2011లో, ఆమె ఫ్రెడెరిక్యూలనెక్స్ లో చేరారు మరియు అప్పటి హై పెర్ఫార్మెన్స్ ఎలాస్టోమర్స్ బిజినెస్ యూనిట్‌లో సెల్స్ మరియు మార్కెటింగ్‌లో వివిధ మేనేజ్‌మెంట్ స్థానాలను చేపట్టారు.

ఎస్ ఎస్ ఇ, లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 10:జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలుష్య నియంత్రణ కోసం వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. ఎస్ ఐ ఎం ఎ టి ఎస్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి డీన్స్, ప్రొఫెసర్లు మరియు విద్యార్థులతో సహా 5000 మంది పాల్గొనేవారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఛాన్సలర్ డాక్టర్ ఎన్ ఎం వీరయ్యన్ నిర్వహించిన చెట్ల ను నాటే కార్యక్రమంతో కార్యక్రమం ప్రారంభమైంది. అంశంపై చర్చాగోష్ఠి లో నిమగ్నమయ్యారు. కాలుష్య నియ ంత్రణ కార్యక్రమాలు, విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ ఆఫ్ ఇంజనీ రింగ్ యొ గాక్క నేషనల్ సోషల్ సర్వీస్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యూనిట్లు కూడా కాలుష్యంపై అవగాహన పెంచడంలో చురుకుగా పాల్గొన్నాయి. ఎస్ ఎస్ ఇ, డైరెక్టర్ డాక్టర్ రమ్య కదీపక్ ఎస్ ఎస్ ఇ, ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ ప్రోత్సహిస్తూ మొత్తం కార్యక్రమాన్ని నిర్వహించారు.

మెన్‌జెల్, ది గౌర్స్ బజాజ్ ఇండస్ట్రీస్ వివిధ ఎగ్జిబిటర్ ఇండియా ఐ టి ఎం ఇ 2022 ప్రారంభం.

హైదరాబాద్, డిసెంబర్ 10:టెక్నాలజీ, ఇన్నోవేషన్, నాలెడ్జ్ డిస్ట్రిబ్యూషన్ కోసం ఒక ప్రధాన గమ్యస్థానం, ఇండియా సొసైటీ ఇండియా ఐ టి ఎం ఇ 2022ని అందజేస్తుంది, తాజా ఎడిషన్ ఎగ్జిబిటర్లు, సందర్శకులు, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అనేక ప్రత్యేకమైన ఆసక్తికరమైన కార్యకలాపాలను ప్రదర్శించడానికి ఫీచర్ చేయడానికి సిద్ధంగా ఉంది.

ఐ, గ్రేటర్ నోయిడా, 2022 ఐ ఈ ఏం ఎల్ 8 ఎస్టిసెంబర్ 8వ తేదీ నుండి 13 డిసెంబర్ 2022 వరకుజరిగే మెగా ఈవెంట్ ఈరోజు అధికారికంగా ప్రారంభం

దేశ సొసైటీ చైర్మన్ ఎస్ హరిశంకర్ మాట్లాడుతూ, "మేము అంతర్జాతీయ మరియు జాతీయ భాగస్వామ్యాన్ని చూసినందుకు చాలా సంతోషిస్తున్నాము మరియు సంతోషిస్తున్నాము, ఈ రోజు భారతదేశం 2022 1వ రోజు, ఇది పెద్ద సంఖ్యలో జనాన్ని ఆశిస్తున్నాము. ఇది నిజంగా గొప్ప రోజు. ఈ ఎక్స్‌పో భారతీయ వస్త్ర తయారీ పరిశ్రమలో ఒక ముందడుగు అని మేము విశ్వసిస్తున్నాము.

కాబట్టి అవును, అటువంటి మెగా ఈవెంట్‌ను నిర్వహించడం చాలా పెద్ద ఫీట్ అయినప్పటికీ, ఈ రోజు వరకు మమ్మల్ని నడిపించేది కూడా భవిష్యత్తు అవకాశాలు మరియు పరిష్కారాలను ఒకే పైకప్పు క్రింద తీసుకురావాలనే మా లక్ష్యం మరియు దృష్టి. భారతదేశంఐ టి ఎం ఇ కూడా గ్రాస్ రూట్ స్థాయి నుండి "మేక్ ఇన్ ఇండియా"లో సహకరిస్తుంది.

ఇండియా ఐ టి ఎం ఇ అనేది వస్త్ర పరిశ్రమ యొక్క ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్‌లు, వాణిజ్య ప్రమోషన్ విభాగాలు మరియు పరిశోధనా సంస్థలలోని 22 అధ్యాయాలకు చెందిన ప్రతినిధులు నెట్‌వర్క్, అన్వేషణ మరియు కమ్యూనికేట్ చేయడానికి కలిసి వచ్చే వ్యాపార కార్యక్రమం. టెక్స్‌టైల్ పరిశ్రమలోని అన్ని ప్రధాన ఆటగాళ్ళు, అలాగే ఆర్థిక సంస్థలు, నిర్ణయాధికారులు మరియు ప్రభుత్వ ప్రతినిధులు ఉన్న ఏకైక వేదిక ఇది, ప్రపంచ వస్త్ర పరిశ్రమను సమర్థవంతంగా మరియు వృత్తిపరంగా ప్రారంభించడానికి ఇది గొప్ప మరియు అత్యంత అనుకూలమైన వేదికగా మారింది.

మెన్‌జెల్, ది గౌర్స్ బజాజ్ ఇండస్ట్రీస్ వంటి వివిధ ఎగ్జిబిటర్ల ద్వారా అనేక ఐస్‌ప్రొడక్ట్ లాంచ్‌లు ఉంటాయి. ఉంటాయి.2022 యొక్క 1వ రోజు, ఇది పెద్ద సంఖ్యలో జనాన్ని ఆశిస్తున్నాము.

ఇది నిజంగా గొప్ప రోజు. ఈ ఎక్స్‌పో భారతీయ వస్త్ర తయారీ పరిశ్రమలో ఒక ముందడుగు అని మేము విశ్వసిస్తున్నాము.

మెన్‌జెల్, ది గౌర్స్ బజాజ్ ఇండస్ట్రీస్ వంటి వివిధ ఎగ్జిబిటర్ల ద్వారా అనేక ఐస్‌ప్రొడక్ట్ లాంచ్‌లు ఉంటాయి.

రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వేములవాడకు చెందిన ఆది శ్రీనివాస్ శనివారం నియామకయ్యారు. రాష్ట్రంలో 26 డీసీసీ ప్రెసిడెంట్ల పేర్లను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ప్రెస్ రిలీజ్ చేశారు. ఆ లిస్టులో రాజన్నసిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆది శ్రీనివాస్ పేరు ఉంది. ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి గా నియామకమైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.